

జగన్ పర్యటనలు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా పక్కా స్కెచ్‌తో జరుగుతున్నాయి.రోడ్లపై మామిడిని వేయడం,పోలీసులపై దురుసు ప్రవర్తన ప్రజాస్వామ్యానికి మచ్చ.ఇది ఓ మాజీ ముఖ్యమంత్రికి తగిన ప్రవర్తన కాదు.ఈ చర్యలు అనాగరికతకు నిదర్శనం.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ



గురువారం 10.07.2025

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 | సంచిక - 93 | www.journalistfile.com | పేజీలు 8 | వెల : రూ.5.00


# ప్రజాసేవకే... టెక్నాలజీ



- ప్రజలకు ఉపయోగపడినప్పుడే సాంకేతికతకు సార్థకత
- ప్రజలకు వైద్య ఖర్చులు పెరిగిపోతున్నాయ్... భారం తగ్గించాలి
- పంటల సాగు మొదలుకుని... మార్కెటింగ్ వరకు రైతులకు అండగా నిలవాలి
- పేదలకూ నాణ్యమైన విద్య అందాలి...
- వివిధ శాఖల్లో గేట్స్ ఫౌండేషన్ సహకారంతో చేపడుతున్న కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** అప్పుడు.. ఇప్పుడు.. ఎప్పుడైనా సరే తాను టెక్నాలజీ గురించి పదే పదే మాట్లాడేది ప్రజల కోసం.. ప్రజలకు మెరుగైన సేవలందించడం కోసమేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వివిధ శాఖల్లో గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై బుధవారం సచివాలయంలోని మొదటి బ్లాకులో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. వ్యవసాయం, విద్య, వైద్యం, పర్యావరణం, ఇన్ఫ్రా, ఆర్టీజీఎస్, స్వర్ణాంధ్ర విజన్-2047, ప్రభుత్వ పాలనలో ఉద్యోగుల కెపాసిటీ బిల్డింగ్ వంటి అంశాల్లో గేట్స్ ఫౌండేషనుతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. ఆయా రంగాల్లో టెక్నాలజీని వినియోగించుకుని ప్రజలకు సేవలను మరింత దగ్గర చేసే అంశంపై గేట్స్ ఫౌండేషన్ సహకారం తీసుకుంటోంది. ఈ సందర్భంగా ఆయా శాఖల్లో బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి చేపడుతున్న కార్యక్రమాల ప్రగతి, పురోగతి వంటి అంశాలపై సీఎం చర్చించారు.

**టెక్నాలజీ కావాలి.. ప్రజలకు ఉపయోగపడాలి..:** ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "ప్రస్తుత యుగంలో టెక్నాలజీ పెద్దఎత్తున అందుబాటులో ఉంది. టెక్నాలజీ ద్వారా చాలా వరకు పనులు త్వరితగతిన పూర్తి చేయగలుగుతున్నాం. అయితే ఆ టెక్నాలజీ ప్రజలకు ఎంతవరకు చేరువ చేయగలిగామనేదే ప్రధానం. రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు సేవలందిస్తోంది. ఆగస్టు 15వ తేదీ నాటికి.. దాదాపు 95 నుంచి 97 శాతం ప్రభుత్వ సేవలు ప్రజలకు ఆన్ లైనులోనే అందుబాటులోకి వచ్చేస్తాయి.

మిగతా 2లో...



# మెగా పేరెంట్ టీచర్ మీట్ 2.0

- రాష్ట్ర వ్యాప్తంగా హాజరు కానున్న 2 కోట్ల మంది విద్యార్థులు-తల్లితండ్రులు-ఉపాధ్యాయులు
- సరికొత్త రికార్డు దిశగా ఈ సమావేశం
- పుట్టపర్తిలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌కు హాజరు కానున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ మరో రికార్డు సృష్టించేందుకు సిద్ధమైంది. ఒకే రోజున 2 కోట్ల మందితో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ప్రభుత్వం నిర్వహించనుంది. విద్యార్థులు, టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీలు, ఉద్యోగులు, అధికారులు, దాతలు, పూర్వ విద్యార్థులు...ఇలా అందరినీ ఒక చోటుకు ప్రభుత్వం తీసుకొస్తోంది. ఈ బృహత్తర కార్యక్రమాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనతో ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇది రెండో కార్యక్రమం. రేపు పుట్టపర్తి నియోజకవర్గం, కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ హాజరు కానున్నారు. విద్యార్థులు, వారి తల్లితండ్రులు ఉపాధ్యాయులతో సీఎం మాట్లాడనున్నారు.

**61 వేల విద్యాసంస్థలు...2 కోట్లమంది భాగస్వాములు :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్, జూనియర్ కాలేజీలలో మెగా పీటీఎం 2.0ను ఒక ఉత్సవంలా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

మిగతా 2లో...

# ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడుల వెల్లువ

- మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి కృషితో ఏవియేషన్ రంగంలో కీలక పెట్టుబడులు
- రాష్ట్రానికి సుస్థిరమైన, నమ్మకమైన పెట్టుబడులు రాక
- నిరుద్యోగ యువతకు.. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన
- రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావారణం
- ఏవియేషన్ రంగంలో దేశంలో అగ్రగామి సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తి

మిగతా 2లో...



# జగన్ పర్యటనలు .. పక్కా ప్రణాళిక



**అమరాతి(జర్నలిస్ట్ ఫైల్) :** వైసీపీ అధినేత జగన్ చేపడుతున్న పర్యటనలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రైతుల సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన జగన్‌కు లేదని, కేవలం రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకే పక్కా ప్రణాళికతో యాత్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులు నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్‌తో కలిసి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. జగన్ పర్యటనలు సినిమా సెట్టింగుల్లా ఉన్నాయని అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు. "పరామర్శకు వెళ్తే రైతులను కలిసి మాట్లాడాలి కానీ, ఐదారు జిల్లాల నుంచి జనాన్ని తరలించడం ఎందుకు? ముందుగా వేసుకున్న

మిగతా 2లో...

# ఆర్ ఎంపిల డిమాండ్ల పరిశీలనకు కమిటీ



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** కొంత కాలంగా ఆర్ ఎంపిలు చేస్తున్న డిమాండ్ల పరిశీలకు కమిటీని వేస్తామని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఆర్ ఎంపిలు, ఆశా వర్కర్లు, ఆంధ్రప్రదేశ్ దేశీయ వైద్య సంఘం డిమాండ్లు,సూచనలపై బుధవారంనాడు వెలగపూడి ఏపీ సచివాలయంలో మంత్రితో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు టి.డి.జనార్దన్ భేటీ ఆయ్యారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న ఆర్ ఎంపిలు తమకు వృత్తి రక్షణ మరియు శిక్షణ అందించాలని కోరుతున్నారు. గతంలో కొంతమంది ఆర్ ఎంపిలకు ఇచ్చిన శిక్షణా కార్యక్రమాన్ని పునరుద్ధరించాలని వారు అడుతుతున్నారు. రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ గా సేవలందించాల్సిన ఆర్ ఎంపిలు రిజిస్టర్ మెడికల్ ప్రాక్టీషనర్లమని, డాక్టర్లమని చెప్పుకుంటూ ప్రాథమిక చికిత్సా కేంద్రాలుగా బోర్డులు పెట్టుకోవడంపై కొన్ని అభ్యంతారాలొచ్చాయని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు వివరించారు. ఆర్ ఎంపిల సేవలను గుర్తించి వారిని కొనసాగించడంపై ఎన్ ఎంసి, సుప్రీం కోర్టు వెలువరించిన అభిప్రాయాలు, ఆర్ ఎంపిలు అనుసరిస్తున్న విధానాలపై వస్తున్న అభ్యంతరాల్ని సమగ్రంగా పరిశీలించి తగు నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని కృష్ణబాబు వ్యాఖ్యానించారు.

అలాగే ఆశా వర్కర్ల సమస్యలపై కూటమి ప్రభుత్వం సానుకూలంగా స్పందిండం పట్ల టిడి జనార్దన్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆశా వర్కర్ల డిమాండ్లకు సంబంధించి ముఖ్యమంత్రి ఆమోదించిన కొన్ని విషయాలు ఆర్థిక శాఖ పరిశీలనలో ఉన్నాయని, ఆ ప్రక్రియను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ కృష్ణబాబుకు సూచించారు. ఇందుకు సంబంధించిన ఫైలు ఆర్థిక శాఖ వద్ద ఉన్నందున, ఆ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని స్పెషల్ సియస్ ఎం.టి.కృష్ణబాబును మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. అలాగే అత్యంత ప్రాచీనమైన ఆయుర్వేద వైద్యానికి అవసరమైన షధ మొక్కల్ని పెంచేందుకు ప్రభుత్వం నుండి ప్రోత్సాహం కావాలని ఆంధ్రప్రదేశ్ దేశీయ వైద్య సంఘం కోరినందున, దీనిని పరిశీలించాలని టిడి జనార్దన్ మంత్రిని కోరారు.

మిగతా 2లో...

# వరప్రదాయని.. పట్టిసీమ



**ఇబ్రహీంపట్నం(జర్నలిస్ట్ ఫైల్) :** వెంటిలేటర్ మీద ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఐసీయూ లోకి తీసుకొచ్చి కోలుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం అందిస్తూ మెరుగైన పాలన అందిస్తున్నారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా పోలవరం కూడి కాలువ ద్వారా కృష్ణా నదిలోకి వచ్చిన గోదావరి జలాలకు ఇబ్రహీం పట్నం పవిత్ర సంఘమం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి జల హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, జిల్లా అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

మిగతా 2లో...

# అభివృద్ధిలో సూపర్ స్పీడ్



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అధ్యక్షతన బుధ వారం రాష్ట్ర సచివాలయంలో 27వ ఈ-మంత్రిమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మీడియాకు వివరాలు వెల్లడించారు. ఆధికారి నివాస సముదాయానికి రూ. 524.70 కోట్లు మంజూరుఅమరావతిలోని నేలపాడులో నిర్మాణంలో ఉన్న ఐదు అంతస్థుల నివాస భవన సముదాయాన్ని వేగంగా పూర్తి చేయాలని మంత్రిమండలి నిర్ణయించింది. మొత్తం 432 ఫ్లాట్లు కలిగిన ఈ భవన సముదాయం పనులకు రూ. 524.70 కోట్లు మంజూరు చేశారు. భూమి కేటాయింపు సమీక్షకు ఆమోదంఅమరావతి ప్రాంత అభివృద్ధి సంస్థ పరిధిలో భూముల కేటాయింపునకు సంబంధించి 2017 నిబంధనలను పునఃసమీక్షించాలని మంత్రిమండలి నిర్ణయించింది. ఇసుక తొలగింపుకు రూ. 286.20 కోట్లుప్రకాశం బ్యారేజీ పరివాహక ప్రాంతాల్లోని ఇసుకను తొలగించేందుకు అనుమతి ఇచ్చారు. ఈ పనులను పర్యావరణ నిబంధనల మేరకు నిర్వర్తించనున్నారు. నీటి వనరుల శాఖలో 71 పనుల కొనసాగింపు25 శాతం లోపు మాత్రమే పూర్తైన 71 పనులను కొనసాగించేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

మిగతా 2లో...

# పనిదినాల పెంపు అవాస్తవం



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఫ్యాక్టరీల చట్టంలోని సెక్షన్ 54, 55, 56, 59, 64 మరియు 65లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణలపై ప్రచారమవుతున్న "కార్మికులపై సవరణ కత్తి" వంటి వార్తలు పూర్తిగా అవాస్తవమైనవని, తప్పుదోవ పట్టించేలా ఉన్నవని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ ఖండించారు. ఈ సవరణల ద్వారా ఫ్యాక్టరీల నిర్వహణ సౌలభ్యం పెరగడమే కాకుండా, కార్మికుల హక్కులు, ఆరోగ్యం, భద్రత, ఆదాయ భద్రత కూడా మరింత మెరుగవుతాయని తెలిపారు. వారానికి 48 గంటల గరిష్ఠ పని పరిమితి, అదనపు సమయం సహా 60 గంటల పరిమితి యధాతథంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**ప్రధాన ప్రతిపాదిత మార్పులు:**

రోజువారీ గరిష్ట పని గంటలు 9 నుంచి 10కి (వారానికి 48 గంటలు యథాతథం)

విశ్రాంతి విరామం: 6 గంటల తర్వాత 30 నిమిషాలు

స్ప్రెడ్ ఓవర్: 10.5 గంటల నుంచి 12 గంటలకు పెంపు.

ఓవర్టైమ్ పరిమితి: త్రైమాసికానికి 50/75 గంటల నుండి 144 గంటలకు పెంపు (రెట్టింపు వేతనం వర్తించును)

ఈ మార్పులు కార్మికుల ఆదాయంలో వృద్ధి, పని జీవితం సమతుల్యత, మరింత విశ్రాంతి దినాల అవకాశాలు వంటి ప్రయోజనాలు కలిగిస్తాయని మంత్రి వివరించారు. ఇవి పెట్టుబడిదారులకు

మిగతా 2లో...




# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



- శ్రంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి
- గ్రుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో రూ.2కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణాలు

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 25, 31వ డివిజన్లలో సుమారు రూ. 2కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గము 25 డివిజన్లో సాయి నగర్ క్రాస్ రోడ్డులో రూ. 50 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైన్లు, మహాత్మా గాంధీ నగర్ మెయిన్ రోడ్డు మరియు ఎక్స్టెన్షన్ ప్రాంతంలో రూ. 50 లక్షలతో సీసీ డ్రైన్లు మరియు ఆర్సీసీ కల్వర్టులు, అలాగే ఆదర్శ్ నగర్ 2వ లైన్ మెయిన్ రోడ్డులో రూ. 16 లక్షలతో సీసీ డ్రెయిన్లు మరియు ఆర్సీసీ కల్వర్టుల నిర్మాణం, సుబ్బారెడ్డి నగర్ మెయిన్ రోడ్డులో 2 మరియు 5వ లైన్లో రూ. 49 లక్షలతో సీసీ రోడ్లు, 31వ డివిజన్ ఏటి అగ్రహారం 1,2 క్రాస్ రోడ్లలో 35 లక్షలతో సీసీ డ్రెయిన్లు మొత్తం రూ. 2కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయటం జరిగింది. అభివృద్ధి, సంక్షేమంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. ఇప్పటికే ఏటి అగ్రహారం రోడ్డు విస్తరణ పనులు జీరో లైన్ నుండి పనులు ప్రారంభమయ్యాయి. పనులు వేగంగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో గాలం వెంకటేశ్వర్లు, దాసరి జ్యోతి, అడపా మాణిక్యాలరావు, కదిరి సంజయ్, సాయి, బుడే, బీజేపీ బుజ్జి, ప్రసాద్, వేముల చిన్న తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్నస్వామికి కానుకల రూపంలో 46.76లక్షల ఆదాయం



**తెనాలి,(జర్నలిస్ట్ ఫైల్)** వైకుంఠపురంలో వేంచేసివున్న శ్రీలక్ష్మీ పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామికి భక్తులు కానుకల రూపంలో 46లక్షల,76,204,రూపాలు, మొక్కుబడుల రూపంలో19గ్రాముల, 500మిల్లీగ్రముల బంగారం,319గ్రాముల వెండి సమర్పించినట్లు ఆలయ సహాయకమీషనర్ వి. అనుపమ పేర్కొన్నారు.

వైకుంఠపురం దేవాలయ ప్రాంగణంలోని కల్యాణ మండపంలొ బుధవారం హుండీల ద్వారా స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకల లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టారు. 113రోజుల కాలపరిమితికి గాను వచ్చిన కానుకల లెక్కింపు ప్రక్రియ,ఆలయ సహాయకమీషనర్ వి. అనుపమ ఆధ్వర్యంలొ, గుంటూరు లాలపేట,గ్రూపుదేవాలయముల సహాయకమీషనర్ టి. సుభద్ర సమక్షంలొ చేపట్టారు. వాలంటీర్లు ఆలయ సిబ్బంది సహకారంతొ నిర్వహించిన హుండీల లెక్కింపు సాయంత్రం వరకు కొనసాగింది. సాయంత్రం ఓప్రకటన ద్వారా, స్వామివారికి కానుకల రూపంలొ వచ్చిన ఆదాయం వివరాలు వెల్లడించారు. కార్యక్రమంలొ ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కుంభం సాయి, కమిటి సభ్యులు, కార్యాలయ సిబ్బంది, అ-ర్చక స్వాములు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలందించాలి : తహసిల్దార్ వెంకట స్వామి



**కాకుమాను,(జర్నలిస్ట్ ఫైల్):** రెవెన్యూ శాఖ పరమైన పలు రకాల సేవలకు సంబంధించి ప్రజలకు సిబ్బంది అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలని కాకుమాను తహసిల్దార్ బి .వెంకట స్వామి తెలిపారు. మండల రెవెన్యూ సిబ్బంది తో తహసిల్దార్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా తహసిల్దార్ మాట్లాడుతూ నిటీతిరువ,రైస్ కార్డు లు, పట్టదార్ పాస్ పుస్తకములు,కుటుంబ సభ్యుల ధృవీకరణ,ఇతర ధృవీకరణ పత్రముల జారి ,కౌలు రైతు కార్డు లు వంటి దరఖాస్తులను త్వరతగిన విచారణ జరిపి అర్జిదారులకు సంబంధించిన ధ్రువపత్రాల నివేదికలను కార్యాలయం లో అందించాలన్నారు. నీటి తీరువ డేటా ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. రైతుల అనుమతితో కౌలు రైతు కార్డులను మంజూరు చేయాలని సూచించారు. రైస్ కార్డులు ఈ కే వై సీ పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ రేషన్ బియ్యం పట్టివేత



**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) :** గుంటూరు జిల్లా, నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారని పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు నల్లపాడు పోలీసులు తనిఖీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం అమరావతి రోడ్డులోని గోరంట్ల నుంచి పేరేచర్ల కు తరలిస్తుండగా పట్టుకున్నారు. రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసు కొని వాహనాన్ని పోలీసులు సీజ్ ంచేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# బంగారుకుటుంబం అవసరం తీర్చే దాతలు ముందుకురావాలి

- స్రబ్ కలెక్టర్ సంజనాసింహ



**తెనాలి,(జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదరిక నిర్మూలన కార్యాచరణలో భాగంగా బంగారు కుటుంబం, పి. ఫోర్ కార్యక్రమం పై, తెనాలి నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో నిర్వహించే, బంగారు కుటుంబాల అవసరం తీర్చే దాతలను గుర్తించాలని,సబ్ కలెక్టర్ సంజనాసింహ పేర్కొన్నారు.

స్థానిక కొత్తపేటలోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలొ బుధవారం సబ్ కలెక్టర్ సంజనా సింహ అధ్యక్షతన నియోజకవర్గంలో పి,ఫోర్ కార్యక్రమ కార్యచరణ పై, క్షేత్ర స్థాయి, అధికాలు, సిబ్బందితొ సమీక్షా సమేవేశం నిర్వహించారు. ఆగస్టు 15 నాటికి నియోజకవర్గ పరిధిలో 11, 172 బంగారు కుటుంబాలను గుర్తించాల్సి ఉన్న నేపధ్యంలొ, సమీక్ష సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. మున్సిపల్ కమిషనర్ లక్ష్మీపతి, తహసిల్దార్ కెవి గోపాలకృష్ణ, %ు%3 సర్వీసెస్ సొసైటీ నిర్వాహకులు డి3 డాక్టర్ శారద, బంగారు కుటుంబాలను సర్వే చేయడం, వారి అవసరాలు తెలుసుకోవడం, దాతలను గుర్తించి వారి ద్వారా బంగారు కుటుంబాలకు ప్రయోజనం చేకూరే విధంగా చేపట్టాల్సిన కార్యాచరణ పై వారి అభిప్రాయాలను వివరించారు. సమావేశం అనంతరం సబ్ కలెక్టర్ సంజనసింహ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్ నుండి ఆవిష్కృతమైన పి,ఫోర్ కార్యక్రమాన్ని, నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ సూచనల మేరకు నియోజకవర్గంలో సర్వే కార్యక్రమాన్ని ఒక కార్యచరణంగా ముందుకు తీసుకు వెళుతున్నట్లు తెలిపారు. ఆగస్టు 15 నాటికి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునే విధంగా సమిష్టి కార్యాచరణతో ముందుకు వెళ్తామన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయాల కార్యదర్శులు,ఆయా గ్రామాల నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

# సి.జి.హెచ్.ఎస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తుకారాం సేవలు సాటిలేనివి

- సిజిహెచ్ఎస్, సి.ఎం.ఓ కోటేశ్వరరావు



**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) :** సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ (సిజిహెచ్ఎస్) సీనియర్ మెడికల్ ఆఫీసర్ గా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్ల కు విలువైన సేవలు అందించిన డాక్టర్ ధారవత్ తుకారాం నిబద్ధత, చిత్తశుద్ధి ప్రశంసనీయమని సిజిహెచ్ఎస్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి.సిహెచ్.కోటేశ్వరరావు కొనియాడారు. గుంటూరు సిజిహెచ్ఎస్ లో నాలుగు సంవత్సరాలుగా పనిచేస్తూ, విజయ వాడకు బదిలీపై వెళుతున్న డాక్టర్ డి.తుకారాం ను నగరంపాలెం లోని సిజిహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్ లో బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి.సీహెచ్.కోటేశ్వరరావు మాట్లాడుతూ బదిలీలు సాధారణమే అయినప్పటికీ, గుంటూరులో తుకారాం అందించిన సేవలు మాత్రం శాశ్వతంగా నిలిచిపోతాయన్నారు. విధి నిర్వహణలో తుకారాం సేవాదృక్పథంతో రోగులకు సేవలందించటం అభినందనీయమన్నారు. అనారోగ్యపాలైన ఉద్యోగులు, పెన్షనర్ల పట్ల ఆయన చేసిన నిస్వార్థ సేవ ప్రతి వైద్యునికి ఆదర్శమన్నారు.

సిజిహెచ్ఎస్ లోకల్ అడ్వైజరీ కమిటీ మెంబర్ గుమ్మడి సీతారామయ్య చౌదరి మాట్లాడుతూ డాక్టర్ తుకారాం రోగుల పట్ల వైద్యునిగానే కాకుండా, మంచి మార్గదర్శకుని గా, ఆత్మీయుడుగా మెలిగేవారన్నారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్స్ పట్ల ఆయన చూపించిన ప్రేమాభిమానాలు అమూల్యమైనవని ప్రశంసించారు. డాక్టర్ తుకారాం మాట్లాడుతూ. సిజిహెచ్ఎస్ వైద్యునిగా గుంటూరుతో వున్న అనుబంధం తన జీవితంలో మరచిపోలేనన్నారు. ఇక్కడి సిఎంఓ సహకారం, ఫార్మశిస్టు, నర్సింగ్ సిబ్బంది తోడ్పాటు, పెన్షనర్ల సంఘాల స్నేహ పూరిత వాత్సల్యం చాలా గొప్పవన్నారు. అనంతరం డాక్టర్ తుకారాం కు జ్ఞాపికలు ఇచ్చి వీడ్కోలు పలికారు. తొలుత ఫార్మశిస్ట్ అయోషబేగం వైద్యునిగా తుకారాం చేసిన సేవల విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో సిజిహెచ్ఎస్ ఉద్యోగులు సునీల్, మురళీ, రామారావు, రత్నరాజు, వెంకటేశ్వర్లు,నందమణి వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దయ్యే వరకు ఉద్యమాలే : సిఐటియు జిల్లా అధ్యక్షులు బాబుప్రసాద్




**తెనాలి,(జర్నలిస్ట్ ఫైల్)** కేంద్రప్రభుత్వం లేబర్ కోడ్స్ అమలుచేస్తే దేశంలో పేదరికము,, నిరుద్యోగము ఆర్థిక అసమానతలు మరింతగా పెరగడంతొ పాటు, దేశ ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నమవుతుందని సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు కొల్లిపర బాబూప్రసాద్ లేబర్ కోడ్ పట్ల తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు.

కేంద్రంలోని కూటమి ప్రభుత్వ విధానాలకు, లేబర్ కోడ్స్ కు,వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు కార్మిక సంఘాలు దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలలో భాగంగా, బుధవారం తెనాలిలొ సి ఐ టి యు ఆధ్వర్యంలొ, వివిధ విభాగాల కార్మికులు, కార్మిక సంఘాలు పట్టణంలొ, భారీ ప్రదర్శన చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం సెంటర్ నుండి బయలుదేరిన ప్రదర్శన, మెయిన్ రోడ్,గాంధీ చౌక్, బోస్ రోడ్ల మీదుగా పొట్టి శ్రీరాములు బొమ్మ సెంటర్కు చేరుకుంది. గత 11 సంవత్సరాలుగా కేంద్రంలోని కూటమి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా పనిచేస్తుంది కానీ కార్మికుల గురించి పట్టించుకోవడం లేదన్నారు. కార్మికుల వేతనాలు ఆరు శాతం కు పడిపోయాయని, పెట్టుబడి కార్పొరేట్ సంస్థలు ఎదుగుతున్న తీరును వివరించారు. పెట్టుబడ దారుల గరిష్ట లాభాలకు గ్యారెంటీ ఇవ్వడానికే లేబర్ కొడితే తెచ్చారని ఆరోపించారు. లేబర్ కూడా విధానాన్ని వ్యతిరేకించుకుంటే జరిగే నష్టాలను వివరించారు. కార్మిక సంఘాల పోరాటాలు కేవలం వారి హక్కుల కోసమే కాదని, దేశాభివృద్ధి మనుగడ కోసమేనని, కేంద్ర ప్రభుత్వ విధానాలకు చెక్ పెట్టేందుకు ఈ సమ్మె తల పెట్టామని అన్నారు. ఈ క్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏవియన్ కుమారి, విద్యుత్ శాఖ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు డి వెంకటేశ్వరరావు, సిఐటియు నాయకులు షేక్ హుస్సేన్ వలి, యుటిఎఫ్ నాయకులు షేక్ అహ్మద్ హుస్సేన్ లు,తమ అభిప్రాయాలను వివరించారు. ఈ ప్రదర్శనలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మంగశగిరి వెంకటేశ్వర్లు ఎం పద్మ డాల్మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జీవి సుబ్బయ్య,సి హెచ్ శేషగిరిరావు,బ్రావరేజ్ యూనియన్ నాయకులు చిన్న గోపాలరావు మల్లికార్జునరావు మార్కెట్ యార్డ్ ముఠా యూనియన్ నాయకులు సి హెచ్ వీరాంజనేయులు రవికుమార్ యూనియన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రెండు గ్రామాలలో పొలం పిలుస్తుంది




**కాకుమాను,(జర్నలిస్ట్ ఫైల్):** మండల పరిధిలోని కాకుమాను, పెద్ది వారిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా మండల వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో భాగంగా కౌలు రైతులు సి సీ ఆర్ సి కార్డులను పొందాలని సూచించారు. భూమి పోషకాలు పెంచుకోవడానికి పచ్చి రొట్టె పైర్లు వేసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయ విభాగం రజినీ మాట్లాడుతూ బీజామృతం తయారీ విధానాన్ని రైతులకు వివరించారు. పశు సంవర్ధక శాఖ వైద్యాధికారి బి. శేఖర్ మాట్లాడుతూ పశువుల మేత కొరకు ఎర్ర జొన్నలు 50 శాతం రాయితీతో అందుబాటులో ఉన్నాయన్నారు. పశువుల దాణా కూడా వైద్యశాల నందు ఉన్నాయన్నారు

# నేటి నుండి టౌన్ చర్చి శత వసంతోత్సవాలు



**తెనాలి,(జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్ర పారిస్ గా పిలుచుకునే తెనాలి వైభవాన్ని చాటె, అనేక ఆధ్యాత్మిక అంశాలలో,బోస్ రోడ్ లోని టౌన్ చర్చి ప్రాంగణానికి ఓ ప్రాధాన్యత ఉంది. శతవసంతాలు పూర్తి చేసుకున్న,ఆంధ్ర ఇవాంజెలికల్ లూథరన్ చర్చ్ ప్రాంగణంలొ,శతవార్షికోత్సవ మహాసభలు ఎంతో ఘనంగా నిర్వహించేందుకు, చర్చి నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

స్థానిక బోస్ రోడ్ లోని టౌన్ చర్చి ప్రాంగణంలో, బుధవారం చర్చి పాస్టర్లు, అడ్ హక్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఉత్సవాల నిర్వహణ కార్యాచరణ వివరించారు. ఈ నెల 10 11, 12 తేదీలలో నిర్వహించే టౌన్ చర్చి శతవార్షిత్సవాలకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. 1925 ఏప్రిల్ 13న అమెరికా దేశానికి చెందిన జార్జ్ దొర టౌన్ చర్చి నిర్మాణం చేపట్టారని, నాటి సామాజిక పరిస్థితులు కనుగుణంగా, విద్య వైద్యం అందని, దళితులు ,నిమ్న జాతుల వారికి పలు సేవలు అందించారని, పాస్టర్లు, నాటివాస్తవ పరిస్థితులను తమ అభిప్రాయాల ద్వారావ్యక్తం చేశారు. చర్చి అభివృద్ధిలో భాగస్వాములైన వారి సేవలను గుర్తు చేశారు. టౌన్ చర్చ్ శతవార్షికోత్సవ ఉత్సవాలలో, గురు, శుక్ర శనివారములు నిర్వహించే కార్యక్రమాలను వివరించారు. అనంతరం ప్రచార బ్రోచర్ను ఆవిష్కరించారు. మీడియా సమావేశంలో చర్చ్ పాస్టర్లు, దేవరపల్లి యేసు రత్నం, రెవరెండ్ యామర్తి లెనిన్ బాబు, రెవరెండ్ దగ్గుమల్లి సాల్మన్ రాజు, రెవరెండ్ మత్తెవిజయభాస్కర ప్రకాష్ బాబు, అడ్ హక్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జనసేనలో చేరిన ఆర్య వైశ్య ప్రముఖులు



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** జనసేన పార్టీలో ఆర్య వైశ్య ప్రముఖులు బుధవారం సాయంత్రం చేరారు. చార్టెర్డ్ అకౌంటెంట్, రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు శ్రీ పెనుగొండ సుబ్బా రాయుడు (విజయవాడ), వైశ్య సత్ర సముదాయం అధ్యక్షులు శ్రీ దేవకీ వెంకటేశ్వర్లు (కనిగిరి), శ్రీ కాశీ అన్నపూర్ణ చౌల్ట్రీస్ అధ్యక్షులు శ్రీ భవనాసి శ్రీనివాస్ (నంద్యాల) బుధవారం శ్రీ పవన్ కళ్యాణ్ గారి సమక్షంలో జనసేనలో చేరారు. వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కుల మతాలకు అతీతంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రజల కోసం చేస్తున్న కార్యక్రమాలు, అవినీతి రహిత పాలనకు ఆకర్షితులై జనసేనలో చేరినట్టు వారు తెలిపారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆలోచనలు, సిద్ధాంతాలు రాష్ట్ర బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**జనసేనలో చేరిన నలుగురు వైసీపీ జడ్పీటీసీలు**

మాజీ సీఎం జగన్ కు షాక్ తగిలింది. జనసేనలో నలుగురు వైసీపీ జడ్పీటీసీలు చేరారు. ఈ మేరకు జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమక్షంలో మంగళగిరిలోని కార్యాలయంలో పశ్చిమ గోదావరి జిల్లా కు చెందిన నలుగురు జడ్పీటీసీలు జనసేన కండువా కప్పుకున్నారు.



# గర్భవతులకు ఉచిత అన్నప్రసాదం



- బ్రహ్మంగారి మఠం పి హెచ్ సిలో మఠం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

**బ్రహ్మంగారి మఠం, (జర్నలిస్ట్ ఫైల్ ) :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గర్భవతుల కోసం ఉచితంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమాన్ని బ్రహ్మంగారి దేవస్థానం ఆధ్వర్యంలో మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. గర్భవతుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, శక్తిని, పోషక విలువలను అందించే రుచికరమైన భోజనాన్ని ప్రేమతో వడ్డించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ "గర్భిణీలకు అవసరమైన పౌష్టికాహారం అందించడం అభినందనీయం. మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి కి ప్రత్యేక కృతజ్ఞతలు." అని పేర్కొన్నారు. శంకర్ బాలాజీ సేవా దృక్పథం ఇటీవల కాలంలో మరింత విస్తృతమవుతుండటం హర్షణీయం. ఆయన మఠాన్ని కేవలం ధార్మిక కార్యకలాపాలకు పరిమితం చేయకుండా, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం, విద్య, సామాజిక సంక్షేమం వంటి రంగాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, నిరంతరం స్పందిస్తూ చక్కటి సామాజిక దృష్టిని కనబరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల యువ నాయకులు పూజ శివ యాదవ్, ఇటుకల శ్రీను, గర్భవతులు, మహిళలు, వైద్య సిబ్బంది, మఠం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గర్భవతులు మరియు వారి కుటుంబ సభ్యులు శంకర్ బాలాజీ సేవలను హృదయపూర్వకంగా అభినందించారు.

# హక్కుల సాధన కోసం నిరసన



**కాకుమాను,(జర్నలిస్ట్ ఫైల్):** కార్పొరేట్ల కు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి తెచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్ ల పిలుపు మేరకు మండల పరిధిలోని సి ఐ టి యు నాయకులు ,అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు మండల కేంద్రం అయిన కాకుమాను లో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ బి. వెంకట స్వామి కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా కార్మిక కోడ్ లను రద్దు చేయుట, ఐసీడీఎస్ కు బడ్జెట్ పెంచాలని, అంగన్వాడీ సిబ్బంది కు తల్లికి వందనం ,ఇతర సంక్షేమ పథకాలన్నీ అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పలు రకాల సమస్యల పరిష్కారం కొరకు నిరసన తెలుపుతున్నట్లు గా తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సి ఐ టి యు నాయకులు ,అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఏఎన్యూ దూరవిద్య పరీక్షలు

**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని దూరవిద్యా కేంద్రం నిర్వహిస్తున్న పీజీ, యూజీ, డిప్లమా, సర్టిఫికెట్ ప్రోగ్రాం పరీక్షలు ఈనెల 10వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని దూర విద్యా కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు, దూర విద్యా పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య దిట్టకవి రామచంద్రన్ లు తెలిపారు. ఈ పరీక్షలు ఆగస్టు ఏడో తేదీ వరకు కొనసాగుతాయన్నారు. సెమిస్టర్ విధానం తో పాటు, వార్షిక, సప్లమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:00 వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 2 సెషన్స్ గా పరీక్షలు ఉంటాయన్నారు.

పరీక్షల నిర్వహణకు రాష్ట్రవ్యాప్తంగా 114 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించాలని పరీక్ష కేంద్ర నిర్వాహకులకు సూచించామన్నారు. పరీక్షల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన, వర్సిటీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై తగు చర్యలు ఉంటాయని వెల్లడించారు.

సజావుగా పరీక్షల నిర్వహణకు ప్రత్యేక పరిశీలకులను నియమించినట్లు చెప్పారు. పరీక్ష కేంద్రాలలో పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక స్క్వాడ్ బృందాలను సిద్ధం చేసినట్లు తెలిపారు.

పరీక్షల నిర్వహణపై ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు వర్సిటీ దూర విద్య కేంద్రంలో ఏర్పాట్లు చేసినట్లు వారు వెల్లడించారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467

# రెడ్‌క్రాస్ మార్గదర్శిగా 278 బంగారు కుటుంబాల్లో వెలుగులు

- రెడ్‌క్రాస్ చొరవ ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకం
- పారిశ్రామిక సంస్థలు, వ్యాపారవేత్తలు, ఎన్నారైలు పెద్దఎత్తున ముందుకు రావాలి
- బంగారు కుటుంబాలకు మార్గదర్శకులై బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ, జులై 9(జర్నలిస్ట్‌ఫైల్):

పేదరికం సమూల నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రారంభించిన పీ4 విధానంలో మేము సైతం భాగమవుతామంటూ రెడ్‌క్రాస్ ఎన్‌టీఆర్ జిల్లా కమిటీ 278 బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకొచ్చిందని.. ఈ స్ఫూర్తితో మరిన్ని పారిశ్రామిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్నారైలు తదితరులు బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. రాజరాజేశ్వరిపేటకు చెందిన 278 కుటుంబాలను దత్తత తీసుకొని ఆ కుటుంబాల ఉన్నతికి మార్గదర్శిగా వ్యవహరిస్తామని.. సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర సాకారానికి కృషిచేస్తామంటూ ప్రతిజ్ఞ పత్రాన్ని జిల్లా కమిటీ ఛైర్మన్ డా. జి.సమరం, కమిటీ సభ్యులతో కలిసి మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా ఎప్పుడూ లేని విధంగా పేదరికాన్ని సమాజం నుంచి దూరం చేయాలనే గొప్ప లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతతో రాష్ట్ర ప్రభుత్వం పీ4 విధానాన్ని తీసుకొచ్చిందని, . బంగారు కుటుంబాలకు బాసటగా నిలిచేందుకు ముందుకు రావాలని ఇచ్చిన పిలుపునకు రెడ్‌క్రాస్ స్పందించడం ఎంతో ఆనందాన్నిస్తోందని పేర్కొన్నారు. పేదరికం లేని సమాజ నిర్మాణానికి ఓ మంచి అడుగు వేసి ఏకంగా 278 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న రెడ్‌క్రాస్‌కు హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. బంగారు కుటుంబాల్లోని పిల్లలకు నాణ్యమైన విద్య, అవసరమైన వారికి వైద్య సేవలు అందించేందుకు రెడ్‌క్రాస్ కృషిచేయనుందని వివరించారు. కెరీర్ పరంగా ఉన్నత స్థానాలు పొందేలా నైపుణ్యాభివృద్ధికి, సుస్థిర ఉపాధి కల్పనకు కూడా సంస్థ చేయూతనిస్తుందన్నారు. రెడ్‌క్రాస్ చొరవ ప్రతిఒక్కరికీ ఆదర్శనీయమని.. ఈ స్ఫూర్తితో మరిన్ని సంస్థలు, వ్యక్తులు ముందుకొచ్చి బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని పేదరిక నిర్మూలన మహా యజ్ఞంలో భాగం కావాలని కోరారు. పీ4 విధానం అమల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఒక సచివాలయం పరిధిలోని అన్ని బంగారు కుటుంబాలను లేదంటే ఒక మొత్తం మండలాన్ని కూడా దత్తత తీసుకోవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో 86 వేల బంగారు కుటుంబాలు ఉన్నా యని.. ఇప్పటికే 400 మందికి పైగా మార్గదర్శులు ముందుకొచ్చారని.. పేద కుటుంబాలను మార్గదర్శులు తమ కుటుంబాలుగా భావించి ఆ కుటుంబాలను పేదరికం నుంచి బయటపడేందుకు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ వైస్ ఛైర్మన్ డా. వెలగా జోషి, కార్యదర్శి ఇ.చిట్టిబాబు పాల్గొన్నారు.

# కార్మికుల కోసం మేనిఫెస్టో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### సెంట్రల్ నియోజకవర్గశాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు కి టి ఎన్ టీ యు సి నాయకులు వినతిపత్రం



విజయవాడ, జులై 9(జర్నలిస్ట్‌ఫైల్):

కార్మికుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు మేనిఫెస్టో లో చెప్పిన విధంగా అమలు చేయాలని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు కి టీ ఎన్ టీ యు సి సెంట్రల్ నియోజకవర్గ అధ్యక్షులు గరిమెళ్ల చిన్నా మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గరిమెళ్ల చిన్నా మాట్లాడుతూ మ్యానిఫెస్టో లో జి ఓ నెంబర్ 21-31 ని సవరణ చేస్తాం అని చెప్పారని, డీజిల్, పెట్రోల్, ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. డ్రైవర్లకు అసంఘాటిత, కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, గ్రీన్ టాక్స్ రద్దు చేస్తామని, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ తగ్గిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అలాగే చంద్రన్న భీమా పాలసి తీసుకువచ్చి 5లక్షలు వున్న పాలసీని, 10లక్షలకు పెంచుతామని, డ్రైవర్ల కుటుంబాలకు 25లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. త్వరిత్తగతిన ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. అలాగే డ్రైవర్లకు ఈ ఎస్ ఐ కల్పించాలని, తెలుగుదేశం (కూటమి )ప్రభుత్వం అధికారం లోకి రాగానే డ్రైవర్లకు 15 వేల రూపాయలు హార్దిక సహాయం చేస్తాం అన్న హామీనికూడా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో టిడిపి ఫ్లోర్ లీడర్ నె లిబండ్ల బాలస్వామి, టీ ఎన్ టీ యు సి అధ్యక్షులు గరిమెళ్ల చిన్నా ప్రధాన కార్యదర్శి కరణం సుబ్రహ్మణ్యం, ముని అప్పలస్వామి, పి శివయ్య, మద్దుల కాశీవిశ్వనాథ్, గద్దల రాజేష్, దండూరి శ్రీను, సుబ్బు,ఎన్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 10న గురుపౌర్ణమి వేడుకలు





గన్నవరం, జులై 9(జర్నలిస్ట్‌ఫైల్):

కృష్ణాజిల్లా గన్నవరం మండలం ముస్తాబాద్ లో ఉన్న శ్రీ విజయ దుర్గ సమేత మల్లికార్జున స్వామి మరియు శ్రీ సద్గురు సాయినాథ స్వామి వార్ల ఆలయంలో ఈ నెల 10వ తేదీ గురువారం... గురు పౌర్ణమి సందర్భంగా అత్యంత వైభవోపేతంగా గురుపౌర్ణమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ ఛైర్మన్ జి వి ఎస్ పద్మావతి, ట్రస్టీలు సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు, ఎం దుర్గాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి స్వరూప శ్రీ విజయ దుర్గ అమ్మవారికి ప్రీతిగా శ్రీ చక్ర నవావర్ణార్చన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర పూజ ఋత్విక్ వరుణ, మహాన్యాస పారాయణ, సూర్య నమస్కారములు, శ్రీ విజయ దుర్గ సమేత మల్లికార్జున స్వామి వారి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, 108 కళశాభిషేకం, శ్రీ దక్షిణామూర్తి స్వామి వారికి, శ్రీ గురు రాఘవేంద్ర స్వామి వారికి అభిషేకములు మరియు శ్రీ సద్గురు సాయినాథ స్వామి వారికి 108 కేజీల పుష్పాభిషేకము శ్రీరమా సహిత సత్యనా రాయణ స్వామి వారి వ్రతము, లక్ష్మీ గణపతి పూర్ణాహుతి, మహా అన్నదాన కార్య క్రమం జరుగుతాయని ఆలయ ఛైర్మన్ పద్మావతి తెలిపారు. యాజ్ఞాక బ్రహ్మ శ్రీకరం మురళీ శర్మ, ఆలయ అర్చకులు ఇటీకాల నాగ పవన్ కుమార్ శర్మల ఆధ్వర్యంలో పూజాభిషేక కార్యక్రమాలు జరగనున్నాయని ఈ కార్యక్రమంలో భక్తు లందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఛైర్మన్ పద్మావతి కోరారు.

# సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి మా ప్రధాన లక్ష్యం

### ఆగిరిపల్లి మండల టీడీపీ మండల అధ్యక్షుడు నక్కనబోయినవేణు

ఆగిరిపల్లి, జూలై 9(జర్నలిస్ట్‌ఫైల్):



సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి మా ప్రధాన లక్ష్యం అని ఆగిరిపల్లి మండల టీడీపీ మండల అధ్యక్షుడు నక్కనబోయినవేణు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత ఐదు సంవత్సరాలు రాష్ట్రంలో విధ్వంసం సృష్టించి రాష్ట్రన్ని అప్పుల పాలు చేశారన్నారు. జగన్ చేసిన మోసాలను ప్రజలు ఇంకా గుర్తుపెట్టుకున్నారన్నారు. ఇప్పుడు ప్రతిపక్ష హొదా కూడా లేకుండా పోయిందన్నారు. అసెంబ్లీ సమావేశాలకు రాకపోవడంతో ప్రజలు మిమ్మల్ని గుర్తుపెట్టుకున్నారన్నారు. అసెంబ్లీకి వచ్చి ప్రజల వైపు పోరాడాలని లేని పక్షంలో బెంగళూరు తాడేపల్లి ప్యాలెస్ కిపరిమితమవుతారు అని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సర కాలంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు.

# గన్నవరం ఎం.ఈ.ఎఫ్ అధ్యక్షుడు గా యేసుబాబు

గన్నవరం, జులై 9(జర్నలిస్ట్‌ఫైల్):



కృష్ణ జిల్లా - గన్నవరం నియోజవర్గ మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గా దేవరపల్లి యేసు బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అని ఎం.ఈ.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు విక్టర్‌బాబు తెలిపారు. మంగళవారం నాడు గన్నవరం అంబేడ్కర్ పార్క్ ఆవరణలో ఉన్న సామాజిక భవనంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దేవరపల్లి విక్టర్ బాబు పాల్గొని నూతన కమిటీ ను ప్రకటించారు. ఈ కమిటీ లో దేవరపల్లి యేసుబాబు అధ్యక్షుడు గా, కె.సతీష్, కాట్రూ వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షుడిగా,పులపాక ఏసు రత్నం,రాబర్ట్ జాన్సన్ లు జనరల్ సెక్రటరీ గా, ఎన్.వెంకటేశ్వరరావు ట్రెజరర్ గా అదే విధంగా కొడాలి జోసెఫ్ ముఖ్య సలహాదారుడుగా, మీడియా ప్రతినిధి గా చక్రవర్తి, లీగల్ అడ్వైజరీ సభ్యులు గా తగరం కిరణం, ఎన్.రమేష్,సభ్యులుగా కోటేశ్వరరావు, జ్ఞానానందం లను ఏకగ్రీవంగా ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా విక్టర్ బాబు మాదిగ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కమిటీ ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ ఆదేశాలను గ్రామ స్థాయిలో తీసుకెళ్లి జాతి బిడ్డల అభివృద్ధి కి అండగా నిలవాలని అన్నారు.మాదిగ జాతి అభివృద్ధి చెందాలంటే మాదిగ ఉద్యోగులంతా ఏకతాటిపై నిలిచి జాతి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉభయ కృష్ణ జిల్లాల ప్రధాన కార్యదర్శి యువరాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ బొకినాల కృష్ణ,జిల్లా ట్రెజరర్ రాచపూడి బాలస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ కుమార్ ,జిల్లా జాయింట్ సెక్రెటరీ కారుమూరి వెంకయ్య,జాతీయ ఉపాధ్యక్షులు (ఎమ్మార్పీఎస్) కృష్ణా జిల్లా ఇంచార్జ్ జలదంకి నర్సింగ్ రావు, జయ ప్రకాష్, గణేష్, ఆర్ టి సి స్టేట్ ఎస్సీ/ఎస్టీ ఛైర్మన్ ఉడుముల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామీణ బ్యాంక్ సీనియర్ మేనేజర్ గా ఇటీవలే పదవి విరమణ చేసిన ఎమ్.సుందర రావుకి శుభాకాంక్షలు తెలిపి వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

# అన్నదాతలకు ఉద్యాన సిరుల పంట





- ఉపాధి హామీ పథకంలో ఉచితంగా పండ్ల తోటల పెంపకం
- రెండు మూడు రెట్లు అధిక ఆదాయం పొందేందుకు వీలు
- కార్యక్రమాన్ని చిన్నసన్నకారు రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది నిబద్ధతతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

తిరువూరు, జులై 9(జర్నలిస్ట్‌ఫైల్):

ఉపాధి హామీ పథకం ఆసరాతో ఉచితంగా పండ్ల తోటల పెంపకాన్ని చేపట్టవచ్చని.. ఉద్యాన పంటల సాగుతో రెండు మూడు రెట్లు అధిక ఆదాయం పొందొచ్చని, ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నదాతలకు సూచించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం-జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం గంపలగూడెం మండలం, గోసవీడు గ్రామంలో ఉద్యాన పంటల పెంపకం మెగా గ్రౌండింగ్ మేళా జరిగింది. ఇమ్మడి నాగమణికి చెందిన 1.15 ఎకరాల భూమిలో మామిడి మొక్కలు నాటే కార్యక్రమాన్ని కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా 645.47 ఎకరాల్లో ఒకేరోజు గ్రౌండింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరిక నిర్మూలన అనే మహాయజ్ఞం జరుగుతోందని.. ఇందులో ఎంపీడీవోలు, ఉపాధి హామీ ఏపీవో, గ్రామ సచివాలయ ఉద్యాన అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితర క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది కీలకభాగస్వాములై రైతులను ఉద్యాన పంటల సాగు దిశగా ప్రోత్సహించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకంతో ఉచితంగా మొక్కలు పంపిణీతో పాటు నిర్వహణకూ ఆర్థిక సహాయం లభిస్తుందని, పథకాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని రైతులకు క్షుణ్ణంగా వివరించి, ప్రోత్సహించాలన్నారు. డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పనకు కూడా ప్రత్యేక పథకాలు ఉన్నాయన్నారు. ప్రధానంగా ఉపాధి హామీ కార్డులున్నవారు ఒకవైపు పథకం ద్వారా ఉపాధి పొందుతూనే మరోవైపు తమ భూమిలో ఉద్యాన పంటలను సాగుచేసుకొని మంచి ఆదాయం పొందాలని కలెక్టర్ సూచించారు.

**సన్న-చిన్నకారు రైతులకు అద్భుత అవకాశం**

మామిడి, జామ, నిమ్మ, సపోట, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, కొబ్బరి, ఆయిల్‌పామ్, ఆపిల్ బేర్, మునగ, మల్లి, గులాబి తోటల పెంపకానికి సన్న-చిన్నకారు రైతులు (అయిదెకరాల లోపు) అర్హులని.. ఉదాహరణకు మామిడికి ఎకరానికి వివిధ రూపాల్లో రూ. 1,09,950 సాయమందుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. జామకు ఎకరానికి రూ. 1,46,971 మేర సాయమందుతుందని, ఎకరంలో 1,600 మల్లె మొక్కల పెంపకానికి దాదాపు రూ. 1,85,396 సహాయం అందించడం జరుగుతుందన్నారు. దానిమ్మకు ఎకరానికి రూ. 2,16,417, డ్రాగన్ ఫ్రూట్‌కు అర ఎకరానికి రూ. 2,00,714 మద్దతు లభిస్తుందని వివరించారు. జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో 4,000 ఎకరాలకుపైగా పండ్లు, పూల తోటలు పెంపకాన్ని లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగిందని..ఇప్పటివరకు 3 వేల ఎకరాలను ఉద్యాన పంటల సాగుకు గుర్తించడం జరిగిందన్నారు. లక్ష్యాన్ని చేరుకునేందుకు అధికారులు, సిబ్బంది నిబద్ధతతో కృషిచేయాలన్నారు. మిర్చి, పత్తి, కూరగాయలు, మొక్కజొన్న పంటలతో పాటు గట్ల చుట్టూ కూడా కొబ్బరి, మునగ, నిమ్మ, జామ, దానిమ్మ వంటి వాటిని చేపట్టి అదనపు ఆదాయాన్ని పొందొచ్చని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, డ్వామా పీడీ ఎ.రాము, సహాయ పీడీ పార్థసారథి, డ్వామా జిల్లా ప్లాంటేషన్ మేనేజర్ కె.ఉష పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోండి

## రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**గన్నవరం, జులై 9(జర్నలిస్ట్‌ఫైల్):**

ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని పేద రోగులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచించారు. గన్నవరం నియోజకవర్గంలోని 33 మంది రోగులకు రూ.23.92 లక్షల సీఎం సహాయనిధి నుండి మంజూరైన ఎల్.ఓ.సిలు, చెక్కులను సోమవారం ఉదయం ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తో కలిసి రోగుల కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన గొట్టిపాటి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి సహాయ నిధికి పెద్ద మొత్తంలో నిధులు వెచ్చిస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే వెంకట్రావు చొరవతో రాష్ట్రవ్యాప్తంగా సీఎం సహాయ నిధి చెక్కుల్లో ఎక్కువ మొత్తంలో గన్నవరం నియోజకవర్గానికి వస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వెంకట్రావు లాంటి ఎమ్మెల్యే దొరకడం నియోజకవర్గ ప్రజల అదృష్టంగా పేర్కొన్నారు. రైతుల సాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు సొంత నిధులతో మోటార్ లో అందించిన యార్లగడ్డను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. గన్నవరం నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యల పరిష్కరించాలంటూ తరచూ తనకు ఫోన్ చేసి వెంటపడుతున్నారని తెలిపారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ అభివృద్ధి సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్న ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడుకు ప్రజలందరూ అండగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, విజయవాడ రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, ఉంగుటూరు మండల అధ్యక్షుడు కొలుసు రవీంద్ర, బాపులపాడు అధ్యక్షులు దయాల రాజేశ్వరావు, టిడిపి నాయకులు కొల్ల ఆనంద్ కుమార్, మొవ్వా వెంకటేశ్వరరావు, మున్న రామకృష్ణ, కుందేటి చంద్రశేఖర్, గంప శ్రీనివాస్ యాదవ్, రామవరప్పాడు ఉప సర్పంచ్ సాంబశివరావు పాల్గొన్నారు.

# పి4తో ముక్తేశ్వరరావు కుటుంబాన్ని ఆదుకుంటాం

## విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ గద్దె రామ్మోహన్



**విజయవాడ, జూలై 9(జర్నలిస్ట్‌ఫైల్):**

అనారోగ్యంతో మఅతిచెందిన సగ్గుర్తి ముక్తేశ్వరరావు కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ గద్దె రామ్మోహన్ అన్నారు. పటమట కౌండిన్య నగర్‌కు చెందిన సగ్గుర్తి ముక్తేశ్వరరావు అనారోగ్యంతో మఅతిచెందారు. ముక్తేశ్వరరావు టిడిపి బూత్ లీడర్‌గా కూడా గతంలో పనిచేశారు. అంతేకాకుండా పార్టీలో చురుకైన వ్యక్తిగా నిస్వార్థంగా పనిచేశారు. ఇటీవల క్యాన్సర్‌కు గురికావటంతో అనారోగ్యంతో ఇబ్బందిపడుతూ విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందారు. సగ్గుర్తి ముక్తేశ్వ రరావు భౌతిక కాయానికి గద్దె రామ్మోహన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న పి 4 పథకంలో భాగంగా సగ్గుర్తి ముక్తేశ్వరరావు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ముక్తేశ్వరరావు సతీమణి కీర్తికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వచ్చేలా కఅషి చేస్తానని తెలిపారు. కుమార్తె సగ్గుర్తి సాత్విక చదువుకు పూర్తిస్థాయిలో ఆర్థిక సహాయం చేస్తానని గద్దె హామీఇచ్చారు. మట్టిఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేశారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వారిలో టిడిపి డివిజన్ ఇన్చార్జ్ గరికిపాటి భద్రి, బిసి నాయకుడు ఆర్.యల్లబాబు, టిడిపి 13వ డివిజన్ అధ్యక్షులు గద్దె ప్రసాద్, శాలివాహన కుమ్మరి కార్పొరేషన్ చైర్మన్ పేరిపి ఈశ్వర్, అర్టీసీ యూనియన్ లీడర్ సగ్గుర్తి ప్రభాకరరావు, టిడిపి , జనసేన నాయకులు ఉన్నారు.

# సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)



**జి కొండూరు, జులై 9(జర్నలిస్ట్‌ఫైల్):**

జి.కొండూరు మండలంలోని చెవుటూరు గ్రామంలో మంగళవారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, భవిష్యత్తులో చేపట్టనున్న కార్యక్రమాలను ప్రజలకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి దారు నాయక్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు విజయబాబు ,బీసీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఉయ్యూరు నరసింహారావు , కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చిట్టిబాబు, వైస్ చైర్మన్ సిహెచ్ శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షుడు పజ్జూరు రవికుమార్ (వెంకయ్య),మండల కార్యదర్శి లంక శివరామకృష్ణ, మైలవరం నియోజకవర్గ టి యన్ యూ సి కార్మిక సంఘం అధ్యక్షులు బుర్సు శివ, మైలవరం నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు పటపంచుల నరసింహారావు చోటూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు పామర్తి వెంకటేశ్వరరావు, కార్యదర్శి బాలరాజు, డిసి చైర్మన్ ఉమ్మడి వెంకటస్వామి, తదితర మండల , గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ర్యాగింగ్, సోషల్ మీడియాపై అవగాహన సదస్సు

**ఆగిరిపల్లి, జూలై 9(జర్నలిస్ట్‌ఫైల్):**



ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారి యొక్క ఆదేశాలపై నూజివీడు డిఎస్పి కె వి వి ఎన్ వి ప్రసాద్ నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ కె రామకృష్ణ యొక్క ఆధ్వర్యంలో ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ వారి యొక్క సిబ్బందితో కలిసి ఆగిరిపల్లి జూనియర్ కళాశాల లో విద్యార్థిని విద్యార్థులతో యాంటీ ర్యాగింగ్ సోషల్ మీడియా వలన జరిగే అనర్థాలను గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ కె రామ కృష్ణ మాట్లాడుతూ యాంటీ ర్యాగింగ్ అనేది ఒక సామాజిక రుగ్మతంగా తయారయిందని చదువుకునే రోజుల్లో ఏదో సరదాగా చేసే ర్యాగింగ్ వలన ఎదుటి వారి మనోభావాలకు భంగం కలిగి ఎంతో మనోవేదన చెందుతున్నారు అని తెలియజేశారు. కొన్ని సంద ర్భాలలో ఆత్మహత్యలు చేసుకున్నటు వంటి విషయాలను గమనించినటు వంటి ప్రభుత్వాలు వారు ర్యాగింగ్ కు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని వివరించారు. ఏదైనా పోలీస్ కేసులలో ఉంటే విద్యార్థిని విద్యార్థులకు భవిష్యత్తు అంధకారం అవుతుందని విదేశాల ప్రయాణాలకు గాని పాస్ పోర్ట్ వెరిఫికేషన్ గాని ఆటంకాలుగా ఏర్పడతాయని తెలియ జేశారు. సోషల్ మీడియా ద్వారా సైబర్ నేరగాళ్లు ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులకు గాలం వేసే సంస్థలు ఎక్కువయ్యాయి అని అన్నారు. ఆన్ లైన్ లో లోన్లు తీసుకుని వారు డబ్బులు కట్టిన ఇంకా డబ్బులు కట్టాలని బెదిరింపు కాల్స్, అసభ్య పదజాలంతో ఫోన్ చేయడం, మేసెజ్ లు పంపడం, మరియు ఏటీఎం సెంటర్లలో కార్డు క్లోనింగ్ డేటా సేకరించి డబ్బు మాయం చేయ డం, బ్యాంక్ నుంచి ఫోన్ చేసినట్టు నమ్మించి ఖాతా, ఏటీఎం కార్డు నెంబర్, పిన్ నెంబర్ తీసుకుని అకౌంట్ నుండి డబ్బు మాయం చేసే ముఠాలున్నాయని అన్నారు.

**"మనకు పరిచయస్తులే ఫేస్ బుక్ ద్వారా వేధింపుల బాధితులు ఇటీవల ఎక్కువయ్యారు.**

ఇద్దరు మధ్య స్నేహం తెగదెంపులయ్యాక, గతంలో దిగిన ఫొటోలు అమ్మాయిలను శాపంగా మారుతున్నాయి. ఆఫొటోలను కాబోయే వరుడికి పంపి పెళ్లి ఆపేసిన ప్రబుద్ధులు చాలామంది ఉన్నారు. అందమైన ఫొటోతో ఫేస్బుక్ అకౌంట్ తెరిచి మోసం చేసిన వారున్నారు. ఇలాంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండడం చాలా అవసరం అని" తెలియజేశారు. ఫేస్బుక్, ట్విట్టర్ వంటి సోషల్ నెట్వర్క్ ను, జీ మెయిల్ను అవసరం మేరకు వాడాలని, ఫొటోలు, వ్యక్తిగత సమాచారం పోస్ట్ చేయవద్దని, ఇంటర్నెట్ను సమాచార సేకరణకు మాత్రమే ఉపయోగించుకోవాలని నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ ఈ అవగాహన సదస్సులో విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆగిరి పల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మరియు విద్యా ర్థిని విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.



# త్వరితంగా కొండ దిగువున సెంట్రల్ రిసెప్షన్ ఏర్పాటు

## ఆలయకార్యనిర్వహణాధికారి వి.కె.శీనానాయక్

**విజయవాడ, జులై 9(జర్నలిస్ట్‌ఫైల్):**

శ్రీ కనకదుర్గమ్మ వారికి కానుకలు సమర్పించడానికి, ఆర్జిత సేవల బుకింగ్, అన్ని రకాల సమాచారం తెలుసుకోవడానికి అర్జునవీధి నుండి రథం సెంటర్ వెళ్ళేదారిలో ఇటీవల ఆక్రమణలు తొలగించిన స్థలంలో సెంట్రల్ రిసెప్షన్ ఆఫీస్ త్వరితంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయకార్యనిర్వహణాధికారి వి.కె.శీనానాయక్ ప్రకటించారు. మంగళవారం దేవస్థానం ఇంజినీర్స్ తో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దుర్గమ్మకు విరాళాలు చెల్లింపు, అన్ని సమాచారాలు తెలుసుకోవడం, పూజలు,సేవా బుకింగ్ తదితర పనులు నిమిత్తం అటు ఘాట్ రోడ్, ఇటు కనకదుర్గా నగర్ వైపు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొని, టోల్ గేట్ ఫీ చెల్లించి, మొబైల్ డిపాజిట్ చేసి కొండ మీద కు చేరడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు భక్తులు ముఖ్యమంత్రి గారి కార్యాలయం దృష్టిలో ఉంచడంతో సీ ఆర్ వో ఆఫీస్,ప్రసాదం కౌంటర్, దేవస్థానం పబ్లికేషన్ స్టాల్,ఆర్జిత సేవల బుకింగ్ తదితర సేవలు ఒకే చోట అందించి భక్తుల ఇబ్బందులు పరిష్కరించేందుకు వీలైనంత త్వరగా ఏర్పాటు చేస్తున్నామని ఈవో వివరించారు.

# పేద వారి కడుపు నింపేందుకే అన్నదానం

## డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం



**విజయవాడ, జులై 9(జర్నలిస్ట్‌ఫైల్):**

పేద వారి కడుపు నింపేందుకే అన్నదానం నిర్వహిస్తున్నారని డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు అవుటుపల్లి విజయ కుమారి అన్నారు. మంగళవారం విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. మహిళలందరూ కలిసి వంటలు చేసి వడ్డించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పలు రకాల వంటలు చేసి ఒక విందు భోజనంలా ఎంతో సంతోషంతో వడ్డించారు. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు విజయలక్ష్మి, జ్యోతిశ్వరి, ఉమామహేశ్వరి, బేబీ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇంద్రకీలాద్రిపై వైభవంగా శాకంభరీ ఉత్సవాలు





- శాకంబరీదేవి అలంకారంలో దర్శనమిస్తున్న కనకదుర్గమ్మ
- తెలుగు రాష్ట్రాల నుంచి ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు
- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆలయ ఈవో శీనునాయక్






**విజయవాడ, జులై 9(జర్నలిస్ట్‌ఫైల్):**

ఇంద్రకీలాద్రిపై దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల ఆలయంలో మూడు రోజుల పాటు జరిగే శాకంబరి ఉత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమ య్యాయి. మూలవిరాట్ దుర్గమ్మను శాకంబరీదేవి రూపంలో పండ్లు, ఫలాలు, ఆకుకూరలు, కూరగాయలతో విశేషంగా అలంకరించారు. ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాలను కూరగాయల దండలతో అందంగా తీర్చిదిద్దారు. దీంతో ఇంద్రకీలాద్రి హరిత వర్ణంలో శోభిల్లుతోంది. 2తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి శాకంబరీదేవి అలం కారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకుంటున్నారు. భారీ ఎత్తున భక్తులు తరలివస్తుండటంతో ఆలయ పరిసరాలు కిటకిట లాడాయి. ఉత్సవాల ప్రారంభం సందర్భంగా ప్రత్యేక పూజల్లో ఆలయ ఈవో శీనునాయక్ పాల్గొన్నారు. ఉత్సవాల్లో తొలి రోజైన మంగళవారం ఆలయ అలంకరణ, కదంబం ప్రసాదం తయారీ కోసం దాదాపు 50 టన్నుల కూరగాయలు వినియోగించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల దాతల నుంచి ఆలయ సిబ్బంది కూరగాయలు సేకరించారు. ఆషాడ సారె సమర్పణ బృందాలు, శాకంబరీ దేవి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేశారు. శాకం బరి ఉత్సవాలు ఈ నెల 10వ తేదీతో ముగియనుండగా, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ ప్రత్యేక, అంతరాలయ దర్శనాలను అధికారులు రద్దు చేశారు. ఉత్సవాల సందర్భంగా ఆలయం వద్ద భారీ పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో టిడిపి నేతలు



బ్రహ్మంగారిమఠం ( జర్నలిస్ట్ ఫైల్ ) : మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు బ్రహ్మంగారిమఠం మండల టీడీపీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ సంవత్సర కాలంలో చేపట్టిన పథకాలలో భాగంగా బుధవారము సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బూత్ నెంబర్: 236 నందు ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించిన టీడీపీ నాయకులు బూత్ కన్వీనర్ తిప్పన ధర్మ నాయుడు, ఆది నారాయణ, జయరాంనాయుడు,పట్టాభిరామ్,రమేష్, మోహన్, గంగమ్మ, రవితేజ. టిడిపి నేతలు పాల్గొన్నారు.

# జిజిహెచ్ గుంటూరులో చిన్నారులకు ఉచిత దుస్తుల పంపిణీ



- "Say Whaat?" సేవా సంస్థతో భాష్యం రామకృష్ణ, జిజిహెచ్ సూపరింటెండెంట్ ఎస్ ఎస్ వి రమణ ప్రోత్సాహం

గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) : గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో సోమవారం "Say Whaat?" స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 0 నుండి 4 సంవత్సరాల వయసు ఉన్న చిన్నారులకు ఉచిత నాణ్యమైన దుస్తుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. భాష్యం విద్యాసంస్థల వ్యవస్థాపకుడు భాష్యం రామకృష్ణ మరియు జిజిహెచ్ సూపరింటెండెంట్ ఎస్ ఎస్ వి రమణ చేతుల మీదుగా దాదాపు 350 మంది చిన్నారులకు విదేశాల నుండి దిగుమతి చేసిన నాణ్యమైన దుస్తులు అందజేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని ఉండవల్లికి చెందిన ఎస్ మారుతి వేణుగోపాల్ కుమార్తె ఎస్ నీరజ ప్రారంభించింది. గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో 2024లో సమాజంలోని అనాథలు, అవసరం ఉన్న చిన్నారులకు ఉచితంగా మంచి దుస్తులు అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 7350 మందికి పైగా 1-4 ఏళ్ల వయసు గల చిన్నారులకు దుస్తులు అందించడంలో ఈ సంస్థ విశేష సేవలందించింది. చిన్నారుల్లో "దానం తీసుకుంటున్నాం" అన్న భావన రాకుండా, వారికి నచ్చిన దుస్తులు స్వయంగా ఎంచుకునే విధంగా వినూత్నంగా కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా భాష్యం రామకృష్ణ, సూపరింటెండెంట్ రమణ సంస్థ సేవలను ప్రశంసించారు. చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చేస్తున్న ఈ అభ్యుదయ కార్యక్రమానికి తమ పూర్తి మద్దతు అందిస్తామని తెలిపారు. సంస్థ తరపున మాట్లాడిన మారుతి వేణుగోపాల్ మాట్లాడుతూ, సమాజంలో 0-4 ఏళ్ల చిన్నారులకు ఇలాంటి నాణ్యమైన దుస్తులు దొరకడం చాలా అరుదని, ప్రజలు తమకు తోచిన సహాయంతో ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

# బిఎల్ఓల శిక్షణ శిబిరం ఉత్సాహంగా




- పారదర్శక ఎన్నికలకై బిఎల్ఓల భాద్యత కీలకం: గుంటూరు కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) : స్వచ్ఛమైన ఓటర్ల జాబితా సిద్ధం చేయడంలో బూత్ లెవల్ అధికారుల (బిఎల్ఓ) పాత్ర ఎంతో కీలకమని, ఎన్నికల నిబంధనలు, చట్టాలపై వారికి సమగ్ర అవగాహన ఉండాలని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ మరియు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు.

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో గుంటూరు తూర్పు 95, పశ్చిమ 94 నియోజకవర్గాల బిఎల్ఓలకు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో బుధవారం శిక్షణ శిబిరం ప్రారంభమైంది.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యానికి తావు లేదని, ప్రతి ఫారాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఏవైనా సందేహాలుంటే సూపర్వైజర్లు లేదా ఏఈఆర్ఓల దృష్టికి తీసుకురావాలన్నారు.

బిఎల్ఓలు ప్రతి క్లైమ్‌కు సంబంధించి పూర్తి రికార్డులు నిర్వహించాలి. అందులో దరఖాస్తుతో పాటు తగిన ఆధారాలు, నోటీసులు, బిఎల్ఓ అభిప్రాయాలు, ఆమోద/నిరాకరణ నిర్ణయాలు, దరఖాస్తుదారుకు అందించిన ధృవపత్రాలు ఉండాలన్నారు.

దశల వారీగా నిర్వహిస్తున్న శిక్షణలో ఎన్నికల నిబంధనలు, చట్టాలపై పూర్తి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం బిఎల్ఓలకు నిర్వహించిన పరీక్షలో ప్రతిభ కనబరిచిన వారిని ప్రశంసా పత్రాలతో సన్మానించారు.

కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఈఆర్ఓ, నగర అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, ఏఈఆర్ఓలు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, రాంబాబు, సూరజ్ కుమార్, సూపరిండెంట్ పద్మనాభరావు, డిప్యూటీ తహసీల్దార్ నాగ మల్లేశ్వరరావు, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు పశ్చిమలో విస్తృతంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) : గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విస్తృతంగా జరుగుతుంది. బుధవారం 45వ డివిజన్ పీరుతోట ప్రాంతంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ 49 డివిజన్ పీరుతోట ప్రాంతంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది. ప్రజలకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ, వారి వద్ద నుండి సలహాలు, సూచనలు స్వీకరించటం జరిగింది. మహిళలకు తల్లికి వందనం, ఉచిత బస్సు పథకాల అమలు చేయటం పై మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన అనుభవంతో ముందుకు నడుపుతున్నారు. రాష్ట్ర మరియు నియోజకవర్గ వ్యాప్తంగా సీసీ రోడ్డు, డ్రైన్లు మరియు కల్వర్టుల నిర్మాణంతో అభివృద్ధిలో దూసుకుపోతుంది. ఈ డివిజన్ లో పర్యటించినప్పుడు వీధి కుక్కల బెడద అధికముగా ఉందని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారు. అయితే రాబోయే 2 నెలల్లో కుక్కల బెడద కూడా పరిష్కరిస్తాము. టిడ్కో ఇళ్ల సమస్యను పరిష్కరించి, అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించేలా కృషి చేస్తాం.



**సమాజంలో వైసీపీకి స్థానం లేదు**

అధికారం పోయిందన్న అక్కసుతో వైసీపీ నేతలు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. జగన్ రెడ్డి ప్రజలను తొక్కుకుంటూ పోతే, ఆ పార్టీ మాజీ మంత్రి, ఎమ్మెల్యేలు ఇష్టానుసారం మహిళల పట్ల నోరు పారేసుకుంటున్నారు. నిన్నటికి నిన్న ఒక బుద్ధి లేని, ఇంగిత జ్ఞానం, విచక్షలేని వ్యక్తి మహిళా ప్రజాప్రతినిధి అయిన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై సభ్య సమాజం తలదించుకునేలా వ్యాఖ్యలు చేస్తే, ఆ పార్టీ అధిష్టానం ఖండించకుండా ఉండటం, ఈ రోజుకి కూడా ప్రసన్నకుమార్ రెడ్డి తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని నిస్సిగ్గుగా ప్రకటించటం చూస్తే, వీరు ఎంత బరితెగించి ఉన్నారో అర్థం అవుతుంది. ఇటువంటి వ్యక్తుల పై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

**విజిటింగ్ వీసా మీద వచ్చిన అంబటి రాంబాబు**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంకు అంబటి రాంబాబు విజిటింగ్ వీసా మీద వచ్చిన ఒక యాత్రికుడు అని, 2029లో మరో యాత్రికుడు వస్తారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఎద్దేవా చేశారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఎమ్మెల్యే స్పందిస్తూ... గుంటూరు పశ్చిమ నియోజకవర్గ వైసిపి ఇంచార్జిగా నియమించటానికే ఒక సంవత్సర కాలం పట్టింది. వైసీపీకి ఎన్నికల సమయంలో అభ్యర్థులు దొరక్క, వారు చేసిన అవినీతికి ప్రజలు ఓడిస్తారనే భయంతో జంబ్లిగ్ పద్ధతిలో జిల్లాలకు కూడా సంబంధం లేని అభ్యర్ధులను పోటీకి పెట్టీ 11 సీట్లకి పరిమితం అయ్యింది. సత్తెనపల్లిలో అవినీతికి పాల్పడిన వ్యక్తిని ఓడిస్తే, అతనిని గుంటూరు పశ్చిమకు తీసుకొచ్చి ఇంచార్జిగా పెడితే ప్రజలు విశ్వసిస్తారు అనుకోవటం అవివేకం. వైసిపి నేతల అవినీతి ఖండాంతరాలు దాటిందని, 2029 లో అంబటికి బదులు మరో వ్యక్తి వచ్చి పోటీ చేస్తారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి కనకాచారి, వడ్లమూడి వెంకటేశ్వరరావు, బెజవాడ రమ్య, ఈశ్వరచారి, రఫీ,నరసింహారావు, కృష్ణారెడ్డి, దుడికి సాంబయ్య, శోభారాణి, ములక సత్య వాణి,నాగుల్ మీరా,ఎలుకా వీరాంజనేయులు, మద్దిరాల మ్యానీ, కొమ్మినేని కోటేశ్వరరావు, దామచర్ల శ్రీనివాస్, కొల్లి అనిల్, పేరయ్య, భద్రయ్య, తెలగతోటి సుధీర్ సంజీవ్, కన్నసాని బాజి, వలి, కడియాల శ్రీదేవి, గుర్రం ప్రసాద్, మొవ్వ వేణు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు మెచ్చిన నాయకుడు ఎమ్మెల్యే నసీర్

- వార్డుల్లో ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు
- 14వ వార్డులో సుపరిపాలన- మన ఎమ్మెల్యే తొలి అడుగు నిర్వహణ
- ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రోగ్రెస్ అడిగిన ఎమ్మెల్యే
- నూరుశాతం సంతృప్తిగా ఉన్నామని చెప్పిన ప్రజలు



గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) :కూటమి సుపరిపాలన ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజల ముంగిటకు వచ్చిన తమ నాయకుడు ఎమ్మెల్యే నసీర్ కు ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. ఏడాది కాలంలో తమ ఇంటికే సంక్షేమాన్ని తీసుకొచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నసీర్ ను మనసారా ఆశీం-ర్వదిస్తున్నారు. సుపరిపాలన -మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 14వ వార్డులో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల వద్దకు వెళ్లి తమ పరిపాలన ఏడాది ప్రోగ్రెస్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు పాలనలో వందకు ఎన్ని మార్కులు వేస్తారంటూ ప్రజలను అడిగారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిపై తామంతా సంతోషంగా ఉన్నామని, వందకు వంద మార్కుల వేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ చెప్పిన మాట చెప్పిన విధంగా సంక్షేమ అభివృద్ధి, పథకాలను అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని తెలిపారు. పించన్లు నాలుగు వేల రూపాయలు పెంచి ప్రతి నెలా ఇంటికే తీసుకొచ్చి అందిస్తున్న ప్రభుత్వాన్ని అవ్వ తాతలు హృదయపూర్వకంగా ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. అనారోగ్యంతో ఏ ఒక్కరు బాధపడకూడదని కృత నిత్యంతో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 200 మందికి రూ. 2.50 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ నిధుల ద్వారా భరోసా కల్పించామని తెలిపారు. ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి వందల కోట్లతో పనులు చేపట్టామని వెల్లడించారు. గుంటూరు జీజీహెచ్ లో పేదలకు మరింత వైద్య సేవలు అందించేందుకు దాతలను భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. దీంతోపాటు పీ4 కార్యక్రమం ద్వారా పేదరికంపై యుద్ధం చేయబోతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్,కార్పొరేటర్ వేముల జ్యోతి, దేవళ్ల వెంకట్, వహీద్, చల్లా ఆంజనేయ ప్రసాద్, అచ్చి కిరణ్, సాదినేని శ్రీనివాసరావు, కొంపల్లి మాలకొండయ్య, రవి, కోటేశ్వరరావు, కలాం, జానీ, అన్సారి, మధు, వేముల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చౌర్యాలపై విజిలెన్స్ విభాగం విస్తృత తనిఖీలు

- గ్రామాల్లో 4447 సేవలు తనిఖీ - 5.59 లక్షల రూపాయల అపరాధ రుసుము



గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) : గుంటూరు జిల్లాలో విద్యుత్ శాఖ విజిలెన్స్ విభాగం మరియు ఆపరేషన్ విభాగం సంయుక్తంగా బుధవారం విస్తృత తనిఖీలు నిర్వహించాయి. కొల్లిపర విభాగంలోని అతోట, చివలురు, చెముడుపాడు, అన్నవరం, దావులూరు, తూములూరు, గొల్లపాలెం, సిరిపురం, హనుమాన్ పాలెం, కొల్లిపర, కుంచవరం, మున్నంగి, పిడపర్రు గ్రామాల్లో ఈ తనిఖీలు జరిగాయి.

ఈ తనిఖీల్లో 60 బృందాలుగా ఏర్పడిన 60 మంది అధికారులు, 180 మంది సిబ్బంది కలసి మొత్తం 4447 విద్యుత్ సేవలను పరిశీలించారు. అక్రమంగా విద్యుత్ వినియోగించిన ముగ్గురిపై 0.70 లక్షల రూపాయల అపరాధ రుసుము విధించగా, అనుమతించిన కేటగిరీకి బదులుగా మరొక కేటగిరీలో విద్యుత్ వినియోగించిన ఇద్దరిపై 0.10 లక్షల రూపాయల జరిమానా విధించారు. అదనపు లోడుతో విద్యుత్ వినియోగించిన 141 మందిపై 4.79 లక్షల రూపాయల రుసుము వసూలు చేశారు. మొత్తం జరిమానా రూ. 5.59 లక్షలు.

విద్యుత్ చట్టానికి అనుగుణంగా ఈ తనిఖీలు నిర్వహించామని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు చింతలపూడి వెంకటేశ్వరరావు (విజిలెన్స్), వి.వి.చిరంజీవి (ఆపరేషన్) సంయుక్తంగా ప్రకటించారు. వినియోగదారులు తమ ప్రాంగణాల్లోని మీటర్లకు సీలు ఉన్నట్లు నిర్ధారించుకోవాలని, లేకపోతే రాతపూర్వకంగా సంబంధిత అధికారులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా తీరప్రాంతాల్లో మీటర్ సీల్లు త్వరగా పాడయ్యే అవకాశం ఉన్నందున తరచూ పరిశీలించాలని సూచించారు.

తనిఖీల్లో మీటర్ సీలు లేకపోవడం, గాట్లు పెట్టడం వంటి చర్యలు విద్యుత్ చౌర్యంగా పరిగణించి, భారత విద్యుత్ చట్టం సెక్షన్ 135 ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తొలిసారి తప్పిదం చేస్తే కాంపౌండింగ్ విధానంలో జరిమానా వసూలు చేసి విడుదల చేస్తారు. రెండవసారి అయితే అరెస్టు చేసి రిమాండ్‌కు పంపుతారు. జరిమానా చెల్లించలేని పరిస్థితుల్లో రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం ఆస్తులు జప్తు చేస్తారు.

విద్యుత్ చౌర్యం సామాజిక నేరమని గుర్తుచేస్తూ, దీనిపై ఫిర్యాదులను పూర్తి వివరాలతో 9440812263, 9440812360, 9440812361 నెంబర్లకు నేరుగా లేదా సందేశం ద్వారా పంపవచ్చని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

ఈ తనిఖీల్లో డిప్యూటీ ఇంజినీర్లు కె.రవికుమార్, ఎన్.మల్లిఖార్జున ప్రసాద్, కె.రాజశేఖర్, సహాయ ఇంజినీర్లు కె.కోటేశ్వరరావు, ఎం.సతీష్ కుమార్, యు.శివశంకర్, పి.ప్రదీప్ కుమార్, ఆపరేషన్ విభాగానికి చెందిన ఇతర డీఈఈలు, ఏఈఈలు పాల్గొన్నారు.

# గుంటూరు సిఎంఓహెచ్ డాక్టర్ అమృతంకు ఘన వీడ్కోలు

- ప్రారిశుధ్య రంగం పురోగతికి సేవలందించిన డాక్టర్ అమృతం: మేయర్, కమిషనర్ ప్రశంస




గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) : గుంటూరు నగర చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ (సిఎంఓహెచ్)గా విధులు నిర్వర్తించిన డాక్టర్ అమృతం తన పని నైపుణ్యం, విజ్ఞానం, హృదయపూర్వక సమీక్షల ద్వారా క్రమకాలంలో అందరి మన్ననలు పొందారని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కొనియాడారు.ఏలూరు జిల్లా వైద్యఆరోగ్యశాఖలో అధికారి పదవికి పదోన్నతి పొందిన డాక్టర్ అమృతం బుధవారం గుంటూరు నగర సిఎంఓహెచ్ బాధ్యతల నుంచి అధికారికంగా వీడ్కోలు పొందారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించబడింది. కమిషనర్ మాట్లాడుతూ, డాక్టర్ అమృతం నేతృత్వంలో గుంటూరు నగరంలో పారిశుధ్య పరిస్థితుల మెరుగుదల కోసం చేపట్టిన పలు కీలక చర్యలు ఫలవంతమయ్యాయని తెలిపారు. కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై హృదయపూర్వక దృష్టితో స్పందించిన డాక్టర్ అమృతం మానవీయ స్వభావానికి చిరస్మరణీయత చేకూరిందని మేయర్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ అధికారులు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు డాక్టర్ అమృతానికి శాలువాలు కప్పి, పూలబొకేలు అందించి సన్మానించారు. ఆమె భవిష్యత్ సేవలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్. శ్రీనివాస్, ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, ఎంహెచ్ఓలు (ఇంచార్జి) రామారావు, సోమశేఖర్, కార్పొరేటర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విఆర్ఓ, సర్వేయర్‌ల పని తీరుపై విచారణ జరపాలి : సీపీఐ మండల కార్యదర్శి ప్రభాకర్




బ్రహ్మంగారిమఠం ( జర్నలిస్ట్ ఫైల్ ) :మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వీఆర్వో మరియు సర్వేయర్లు చేసిన రెవెన్యూ పనులపై విచారణ జరపాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి ప్రభాకర్ డిమాండ్ చేశారు. మండలంలోని వీఆర్వో మరియు సర్వేయర్లు భూములు ఆన్లైన్లు మరియు కొలతలు, వివాదంలో ఉన్న భూములు మరియు అక్రమంగా ఆక్రమించుకొని స్వాధీనం చేసుకున్న కబ్జాదారుల భూములను కబ్జాదారులకు సక్కపెట్టడంలో ఈ రెండు శాఖల అధికారులు కమిషన్లకు కక్కుర్తి పడి కబ్జాదారులతో కుమ్మక్కై లక్షల రూపాయలు దోచుకుని కబ్జాదారులకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ భూములను సైతం కబ్జాదారులకు ఆన్లైన్ చేపించారని వారు పేర్కొన్నారు. ఎక్కడ భూమి కనబడితే అది ఆక్రమించి స్వాధీనం చేసుకోవడం భూకబ్జాదారుల లక్షణమని దానికి వీఆర్వోలు మరియు సర్వేయర్లు ఆక్రమణదారులకు భూములు కట్టబెట్టడంలో కీలక పాత్ర పోషించారని 2019 నుంచి ఇప్పటివరకు వారు చేసిన పని తీరుపై బద్వేలు ఆర్డీవో విచారణ జరపాలని అధికారుల బదిలీలను కొద్ది కాలం వాయిదా వేసి వారి పనితీరుపై విచారణ జరిపి తర్వాత బదిలీలు కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. బ్రహ్మంగారి మఠం మండలంలో వందల ఎకరాలు కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లడానికి ప్రధాన కారణం వీఆర్వోలు మరియు సర్వేయర్లే. వీరు కబ్జాదారులు ఆక్రమించిన భూమిలో ఎవరైనా హక్కు దారులు ఉన్నారా లేదా ఆ భూమి ప్రభుత్వానికి సంబంధించినదా అని చూడకుండా కాసులకు కక్కుర్తి పడి రాత్రికి రాత్రి ఆన్లైన్ చేపించడంలో వీరు కీలక పాత్ర పోషించారు. జాతీయ రహదారులకు సైతం కేటాయించిన భూముల్లో అక్రమాలు చేసి డబ్బులు కాజేశరని ఆయన అన్నారు. కాబట్టి ఆర్డీవో మరియు జిల్లా కలెక్టర్ బ్రహ్మంగారి మఠం మండలంలోని రెవెన్యూ అధికారుల బదిలీలను కొద్ది కాలం వాయిదా వేసి విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆక్రమణకు గురైన భూముల లిస్టును తీసుకొని ఎవరి పరిధిలో చేశారు. ఏ సంవత్సరంలో చేశారు. అనే లిస్టు ను జిల్లా కలెక్టర్ కు అప్పగిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు రెడ్డిపల్లి నారాయణ చేజర్ల రవిలు పాల్గొన్నారు.

# గురు పూజ మహోత్సవాలకు తరలి రండి



- భక్తులకు, శిష్యులకు వెంకటాద్రి స్వామి పిలుపు

బ్రహ్మంగారిమఠం( జర్నలిస్ట్ ఫైల్): బ్రహ్మంగారిమఠం లో సజీవ సమాధి నిష్ఠ వహించిన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర పాముల వారి మఠంలో గురువారం జరిగే గురుపూజ మహోత్సవాలకు స్వామి వారిభక్తులు ,మా తండ్రి గారైన దివంగత మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వాముల వారి శిష్య బృందం తరలి రావాలని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి 8వ తరం మనవడు శ్రీ వెంకటాద్రి స్వాముల వారు బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు జరిగే గురుపూజ మహోత్సవాలు ఘనంగా జరగనున్నట్లు ఆయన తెలిపారు. గురుపూజోత్సవాలకు భక్తులు శిష్యులు అధిక సంఖ్యలో పాల్గొని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. ఈ గురుపూజోత్సవాలు దేవాలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ,ఆలయ మేనేజర్ ఈశ్వర చారి ల ఆధ్వర్యంలో జరగనున్నట్లు వెంకటాద్రి స్వామి తెలిపారు. కావున స్వామి వారి భక్తులు, నాన్నగారి శిష్య బృందం పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ గురుపూజోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు .

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

# బ్యాటరీ సైకిల్ సిద్ధూని అభినందించిన పవన్ కళ్యాణ్



- వినూత్న ఆవిష్కరణను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రివర్యులు
- రూ. లక్ష ప్రోత్సాహకం అందజేత

**మంగళగిరి(జర్నలిస్ట్ ఫైల్) :** అతి తక్కువ ఖర్చుతో.. బ్యాటరీతో నడిచే సైకిల్ ను రూపొందించిన విజయనగరం జిల్లాకు చెందిన ఇంటర్మీడియెట్ విద్యార్థి రాజాపు సిద్ధూని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు. వినూత్న ఆలోచనతో సరికొత్త ఆవిష్కరణకు రూపం ఇచ్చిన సిద్ధూ గురించి సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకుని అతన్ని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయానికి పిలిపించుకుని ప్రత్యేకంగా మాట్లాడారు. సిద్ధూ ఆవిష్కరించిన సైకిల్ ని స్వయంగా నడిపారు. అతని ఆలోచనలు తెలుసుకుని అబ్బురపడ్డారు. సిద్ధూ రూపొందించిన గ్రాసరీ గురూ వాట్సప్ సర్వీస్ బ్రోచర్ చూసి ప్రత్యేకంగా అభినందించారు. అతని ఆలోచనలకు మరింత పదును పెట్టాలని ఆకాంక్షిస్తూ రూ. లక్ష ప్రోత్సాహకం అందించారు. ఆ సైకిల్ పై సిద్ధూని కూర్చోబెట్టుకొని నడిపారు.

విజయనగరం జిల్లా, జాడవారి కొత్తవలస గ్రామానికి చెందిన సిద్ధూ సుదూరంలో ఉన్న కాలేజీకి వెళ్లేందుకు స్వయంగా ఒక ఎలక్ట్రిక్ సైకిల్ తయారు చేశాడు. మూడు గంటలు బ్యాటరీ ఛార్జ్ చేస్తే 80 కిలోమీటర్లు ప్రయాణించగల ఈ సైకిల్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది.

# ధాన్యం రైతులకు శుభవార్త



- బకాయి ధాన్యం నగదు చెల్లింపులకు పౌరసరఫరాల సంస్థకు 1000 కోట్లు విడుదల
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రైతుల నుండి సేకరించిన ధాన్యం కు సంబంధించి 24 గంటల్లోనే నగదును రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. గత రబీ 2024-25 సీజన్ లో రైతుల నుండి సేకరించిన వరి ధాన్యం బకాయి చెల్లింపులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చొరవతో పౌర సరఫరాల సంస్థకు 1000 కోట్ల రూపాయలు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ నుండి ఏపి మార్క్‌ఫెడ్ కు రూ.1000 కోట్లు రుణం అనుమతి పొందామని, ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా ఏపి మార్క్‌ఫెడ్ నుండి సదరు రూ.1000 కోట్ల నగదును పౌర సరఫరాల సంస్థకు బదిలీ అయ్యాయని తెలిపారు. మార్క్‌ఫెడ్ కు ఇప్పటికే ఉన్నటువంటి రూ.6,700 కోట్ల రుణానికి అదనంగా రూ.1,000 కోట్ల రుణాన్ని పొందామని తెలిపారు. రైతుల నుండి సేకరించిన ధాన్యం నగదు చెల్లింపులు రైతులకు వెనువెంటనే చేయబడతాయని మంత్రి అచ్చెన్నాయుడు గారు వెల్లడించారు.

# ఆర్టీసీ క్రానిక్ వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేక మందుల కొనుగోలు అవసరం

- ఆర్టీసీ ఆసుపత్రుల ద్వారానే మందులు అందించాలని ఏపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్

**విజయవాడ ( జర్నలిస్ట్ ఫైల్ ) :** క్యాన్సర్, గుండె సంబంధిత సమస్యలు, నరాలు, కిడ్నీలకు సంబంధించిన దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఆర్టీసీ ఉద్యోగులకు ప్రత్యేకంగా మందులు కొనుగోలు చేసి, సంస్థ ఆసుపత్రుల ద్వారా అందించాలంటూ ఏపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆర్టీసీ మేనేజ్‌మెంట్‌ను కోరింది.

ఆర్టీసీలో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నప్పటికీ, ప్రస్తుతం ఆర్టీసీ ఆసుపత్రులు వారిని ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్లకు దూరం చేయడమే తప్ప మందులు సరఫరా చేయడం లేదని యూనియన్ నేతలు తెలిపారు. గతంలో ఆర్టీసీ ఆసుపత్రులలో అందుబాటులో లేని మందులను ప్రత్యేకంగా కొనుగోలు చేసి డిస్పెన్సరీల ద్వారా పంపిణీ చేస్తూ ఉద్యోగులను ఆదుకున్న సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు.

అయితే ఇప్పటి పరిస్థితుల్లో ఆ మందులు ప్రతినెలా ప్రైవేట్‌గా కొనుగోలు చేయడం సాధ్యం కావడం లేదని, వైద్యం సరైన రీతిలో అందకపోవడంతో ప్రతి సంవత్సరం సుమారు 350 మంది ఆర్టీసీ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోతున్నట్టు యూనియన్ పేర్కొంది.

ఈ నేపథ్యంలో బుధవారం ఆర్టీసీ వీసీ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావుకు లేఖ రాసి, క్రానిక్ వ్యాధులతో బాధపడుతున్న ఉద్యోగులకు అవసరమైన మందులు ఆయా స్పెషలిస్టుల సూచన మేరకు ప్రత్యేకంగా కొనుగోలు చేసి, ఆర్టీసీ ఆసుపత్రులు, డిస్పెన్సరీల ద్వారా సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు ఏపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి. నరసయ్య ఒక ప్రకటన విడుదల చేశారు. మానవతా దృక్పథంతో దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ, సంస్థ మేనేజ్‌మెంట్‌కు హితవు పలికారు.

# నవంబరు 14,15 తేదీల్లో విశాఖపట్నంలో సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** నవంబరు 14,15 తేదీల్లో రెండు రోజుల పాటు విశాఖపట్నంలో సిఐఐ(కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్)30 వ పార్టనర్ షిప్ సమ్మిట్ జరగనుంది. ఇందుకు సంబంధించిన సన్నాహక ఏర్పాట్లపై బుధవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ టెక్నాలజీని ఉపయోగించి ఈసమ్మిట్ కు సంబంధించిన రిజిస్ట్రేషన్ సహా ఇతర ఏర్పాట్లకు సంబంధించిన అన్ని అంశాలను ఆన్లైన్ చేయాలన్నారు. ఈసమ్మిట్ ను విజయవంతంగా నిర్వహించేందుకు ఇప్పటి నుండే తగిన సన్నాహక ఏర్పాట్లను మొదలు పెట్టాలని పరిశ్రమల శాఖ అధికారులను,విశాఖపట్నం జిల్లా కలెక్టర్ సహా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈసమ్మిట్ నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించి ఎప్పటికప్పుడు సిఐఐతో సమన్వయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పరిశ్రమలు, వాణిజ్యశాఖ కార్యదర్శి నోడలు అధికారిగా ఉంటారని చెప్పారు. ఈ సమ్మిట్ కు కేంద్ర ప్రభుత్వం నుండి కేంద్ర మంత్రులు పలు శాఖల ఉన్నతాధికారులు సహా భారత పరిశ్రమల సమాఖ్య తదితర సంస్థలకు చెందిన అధిక సంఖ్యలో ప్రతినిధులు పాల్గొనున్నందున అందుకు అనుగుణంగా తగిన పటిష్ట ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్రంలోని ముఖ్యమైన ప్రాజెక్టులను ఈసమ్మిట్లో ఎగ్జిబిషన్ లో షోకేషింగ్ చేసేందుకు ఆయా శాఖల కార్యదర్శులు ఆయా ప్రాజెక్టులు,పథకాలకు సంబంధించిన కంటెంట్ ను గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈసమ్మిట్ కు సంబంధించి వెంటనే మీడియా పార్టనర్ ను ఖరారు చేయాలని సమాచారశాఖ డైరెక్టర్ కు సిఎస్ విజయానంద్ చెప్పారు.

ఈసమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్య శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్ మాట్లాడుతూ సిఐఐ 30వ పార్టనర్ షిప్ ను సమ్మిట్ కు సంబంధించి సిఎస్ అధ్యక్షతన ఇది తొలి వర్కింగ్ కమిటీ సమావేశమని అన్నారు. ఈనెల 16న రెండవ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం మంత్రుల బృందం (జిఓఎం) సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. వచ్చే వర్కింగ్ కమిటీ సమావేశం నాటికి ఈసమ్మిట్ కు చెందిన లోగో,వివిధ ప్రచారాలకు సంబంధించి వీడియో తదితర మెటీరియల్ ను సిద్ధం చేయడం జరుగుతందని తెలిపారు. విశాఖలో జరిగే పార్టనర్ షిప్పు సమ్మిట్ లో భాగంగా రోడ్డు షో,ఎగ్జిబిషన్,పలు ప్రాజెక్టులకు సంబంధించిన ఎంఓయులను కుదుర్చుకోవడం జరుగుతుందని అన్నారు. ఈపార్టనర్ షిప్పు సమ్మిట్ ను విజయవంతం చేసేందుకు వీలుగా వివిధ శాఖలకు సెక్టార్ వారీగా బాధ్యలను కేటాయించడం జరుగుతోందని చెప్పారు. అంతేగాక సిటీ బ్యూటిఫికేషన్, ఎగ్జిభిషన్, ప్రోటోకాల్,రిసెప్షన్,ఎకామడేషన్,ట్రాన్సుపోర్టు మరియు లాజిస్టిక్స్, కల్చరల్,మీడియా,ట్రాఫిక్ అండ్ సెక్యురిటీ వంటి పలు కమిటీలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని యువరాజ్ పేర్కొన్నారు.

ఈసమావేశంలో ఏపిఐఐసి ఎండి అభిషిక్త కిషోర్, డైరెక్టర్ ఐఅండ్పిఆర్ హిమాన్షు శుక్ల, పరిశ్రమల శాఖ అదనపు సంచాలకులు రామలింగేశ్వర రాజు,నెడ్ క్యాప్ ఎండి కమలాకర్ బాబు,సిఐఐ దక్షిణ ప్రాంత రీజనల్ డైరెక్టర్ ఎన్ఎం జయేశ్,ఇడి సాయ్ కత్ రాయ్ చౌదరి,ఎపి హెడ్ బి శ్రీనివాస్ సతీష్,జియం జె.ఇమాన్యుల్ మహేష్ కుమార్,సీయనిర్ కన్సల్టెంట్ రాజగోపాల్,తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎంఎయుడి ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్,పర్యాటక సంస్థ ఎండి ఆమ్రపాలి,ఐటి శాఖ కార్యదర్శి కె.భాస్కర్,ఆహారశుద్ధి శాఖ కార్యదర్శి చిరంజీవి చౌదరి తదితర అధికారులు వర్చువల్ గా పాల్గొన్నారు.

# సైబర్ నేరాల నివారణపై బ్యాంకు మేనేజర్లతో సమన్వయ భేటీ

- పోలీసు, బ్యాంకుల పరస్పర సహకారంతోనే సైబర్ మోసాల నివారణ
- గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) :** గుంటూరు జిల్లా పోలీసు కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో బుధవారం సైబర్ నేరాల నివారణపై జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ నేతృత్వంలో, గుంటూరు జిల్లాలోని అన్ని బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు. సాంకేతిక మార్పులతో పాటు సైబర్ మోసాలు విస్తృతమవుతున్న నేపథ్యంలో ప్రజలకు ముందస్తు హెచ్చరికలు, అవగాహన కల్పించేందుకు ఈ సమావేశం నిర్వహించబడింది.

సమావేశంలో ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేయడం అత్యవసరమని, పోలీసు శాఖతో పాటు బ్యాంకులు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మోసపోయినవారు నేషనల్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు ఫోన్ చేసి లేదా సమీప పోలీస్ స్టేషన్ లేదా బ్యాంకు అధికారులను సంప్రదించి తక్షణ సహాయం పొందవచ్చన్నారు. NCRB పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేసినవారికి ఎఫ్ఐఆర్ అవసరం లేకుండానే తక్షణ చర్యలు తీసుకునే విధంగా వ్యవస్థ అమలులో ఉందన్నారు.

ఇటీవలి కాలంలో డిజిటల్ అరెస్టులు, లోన్ యాప్ మోసాలు, పెట్టుబడి మోసాలు పెరుగుతున్నాయని తెలిపారు. ఈ మోసాల గురించి ఖాతాదారులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. మొబైల్ ఫోన్లు, డిజిటల్ బ్యాంకింగ్ మార్గాల ద్వారా ఎక్కువ నేరాలు జరుగుతున్నాయని, వినియోగదారులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

టెలీకాన్ఫరెన్స్, మెసేజ్‌లు, ఈమెయిల్స్ ద్వారా ఖాతాదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచిస్తూ, ఈ సందర్భంగా పోలీసు శాఖ రూపొందించిన ప్రత్యేక సైబర్ అవగాహన బ్రోచర్‌ను ఎస్పీ సతీష్ కుమార్ ఆవిష్కరించారు. బ్యాంకులు ప్రజలకు అత్యంత దగ్గరగా ఉన్నందున వారు సైబర్ భద్రతపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించాలని అన్నారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు జి.వి. రమణమూర్తి (అడ్మినిస్ట్రేషన్), కె. సుప్రజ (క్రైమ్స్), యూనియన్ బ్యాంక్ డీజీఎం జవహర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మహిపాల్ రెడ్డి, గుంటూరు జిల్లా ఐటీ కోర్ సీఐ నిస్సార్ బాషా, అన్ని బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

# లోకేష్ ను కలిసిన రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడు మాధవ్



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన పీవీఎన్ మాధవ్... మంత్రి నారా లోకేష్ ను ఉండవల్లి నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్... మాధవ్ ను మంగళగిరి శాలువాతో సత్కరించారు. ప్రతిపక్షంలో ఉండగా శాసనమండలిలో ప్రజా సమస్యలపై కలిసి పోరాడిన సందర్భాన్ని ఇద్దరు నేతలు నెమరు వేసుకున్నారు. మృదు స్వభావిగా పేరున్న మాధవ్ కు రాష్ట్ర సమస్యలపై సంపూర్ణమైన అవగాహన ఉంది. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం కలిసి పని చేద్దామని లోకేష్ అన్నారు.

# పునరావాసం పై అధికారులతో సమీక్షించిన చైర్మన్



- పోలవరం పునరావాస పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
- డాక్టర్ డివిజి శంకరరావు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్

**విజయవాడ(జర్నలిస్ట్ ఫైల్) :** పోలవరం నిర్వాసితుల పునరావాసానికి సంబంధించి త్వరితగతిన అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు తెలిపారు పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ అధికారులతో చైర్మన్ మంగళవారం విజయవాడ తన కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలతో పాటు ఐటిడిఎ పరిధిలోని గిరిజనులకు అందుతున్న పునరావాస వివరాలు, పునరావాసం, ఉద్యోగ ఉపాధి కల్పన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ పరిధిలో తాను క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు తన దృష్టికి వచ్చిన అనేక సమస్యలను అధికారులకు తెలిపి, ఆయా సమస్యలపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మొత్తం 373 గ్రామాలకు పునరావాసం అందించే దిశగా చర్యలు చేపట్టామని అధికారులు ఈ సందర్భంగా వివరించారు. మొత్తం 76 కాలనీలు మంజూరు కాగా, 26 కాలనీలు పూర్తయ్యాయన్నారు. ఆయా కాలనీల్లో తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం తదితర మౌలిక సదుపాయాలు ఏ మేరకు అందుతున్నాయనే వివరాలు తెలుసుకుని, పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉపాధి కల్పనకు సంబంధించి కంప్యూటర్ శిక్షణ, మెకానికల్ వర్క్స్ తో పాటు కుట్టు పనిలో శిక్షణ అందిస్తున్నామని, 5,223 మందికి స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కూడా అందిస్తున్నామన్నారు. భూములు కోల్పోయిన గిరిజనులకు ప్రత్యామ్నాయంగా భూములు అందజేయడం జరిగిందని, 18,320 మందికి గాను 9,249 మందికి పూర్తి నష్టపరిహారం అంజేశామని తెలిపారు. ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేసిన కాలనీలకు రోడ్లు, రవాణా సౌకర్యాల కల్పనపై కమిషన్ చైర్మన్ ఆరా తీశారు. ఏజన్సీ ప్రాంతాల ప్రజలు ప్రత్యేక జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలుంటాయని, పునరావాస కల్పనలో అందుకు అనుగుణంగానే సహజ జీవన శైలికి అద్దం పట్టేలా పునరావాస చర్యలు తీసుకోవాల్సి వుంటుందని కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకరరావు అధికారులకు తెలిపారు. పునరావాసానికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహకారంతో నిర్వాసితులకు భవిష్యత్ లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకరరావు ఆదేశించారు. ఈ సమావేశంలో సెక్రెటరీ కమిషన్ కార్యదర్శి, డిప్యూటీ డైరెక్టర్ , ఆర్ అండ్ ఆర్ పర్యవేక్షకులు, సీనియర్ సహాయకులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోండి: ఎస్పీ వకుల్ జిందల్

- గ్రేవ్, పోక్సో, మిస్సింగ్ కేసులపై సమీక్ష... రాత్రి గస్తీ ముమ్మరం చేయాలన్న ఎస్పీ



**విజయనగరం ( జర్నలిస్ట్ ఫైల్ ) :** విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం మాసాంత నేర సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అధ్యక్షత వహించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల నుండి హాజరైన సీఐలు, ఎస్ఐలు, డీఎస్పీలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. జిల్లాలో పెరిగిన నేరాలు, వాటిపై దర్యాప్తు పురోగతిని సమీక్షించిన ఎస్పీ... రాత్రి గస్తీలను మరింత ముమ్మరం చేయాలని, నేరాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఎస్పీ మాట్లాడుతూ, ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న గంజాయి అక్రమ రవాణా, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో, ఎన్డీపీఎస్, మిస్సింగ్, మహిళలపై జరిగే నేరాల వంటి కేసుల్లో తీక్షణంగా పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. బాధితుల న్యాయ హక్కులకు విలువనిచ్చే విధంగా దర్యాప్తు జరగాలన్నారు. ప్రత్యేకించి, హిస్టరీ షీట్లున్న నేరస్తుల కదలికలపై నిఘా పెంచాలన్నారు. వారిని ప్రతి వారం స్టేషనుకు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించాలని, పునరావృతంగా నేరాల్లో పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అదృశ్యమైనవారిని గుర్తించేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని, ఆటో డ్రైవర్ల వివరాలను సేకరించి, నేరపు పూర్వ చరిత్ర కలిగిన వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. మహిళల భద్రత కోసం శక్తి యాప్ వినియోగంపై అవగాహన కల్పించాలని, పాఠశాలలు, కళాశాలల విద్యార్థినులకు స్వీయరక్షణ పాఠాలు చెప్పే శక్తి వారియర్స్ బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

112, శక్తి ఎస్.ఓ.ఎస్.కు వచ్చే అత్యవసర కాల్స్‌పై వెంటనే స్పందించాలి. సంఘటనా స్థలానికి తక్షణమే చేరుకోవాలి. రాత్రి పెట్రోలింగ్ సమయంలో దేవాలయాలు, చర్చిలు, మసీదులు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలపై నిఘా పెట్టాలని ఎస్పీ సూచించారు. హైవేలపై ప్రమాదాలు జరగకుండా చాకచక్యంగా హైవే పెట్రోలింగ్ నిర్వహించాలి.

ఈ సందర్భంగా, గత కొంతకాలంగా గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు, లోక్ అదాలత్‌లో అత్యధిక కేసులు పరిష్కరించేందుకు, సీసీటీఎన్ఎస్‌లో కేసుల ఎంట్రీను వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన పోలీసులు, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ప్రశంసా పత్రాలను అందజేశారు.

సమావేశంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డీఎస్పీ జి.భవ్యరెడ్డి, చీపురుపల్లి డీఎస్పీ ఎస్.రాఘవులు, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఆర్.గోవిందరావు, డీటీసీ డీఎస్పీ ఎం.వీరకుమార్, న్యాయ సలహాదారులు వై.పరశురాం, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక సమ్మె జయప్రదం

- 15 లక్షల మంది కార్మికుల భాగస్వామ్యం



**విజయవాడ ( జర్నలిస్ట్ ఫైల్ ) :** కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన కార్మిక సమ్మె అఖండ విజయాన్ని సాధించింది. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు నిర్వహించిన ఈ సమ్మెలో రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల మంది కార్మికులు పాల్గొన్నారు. అన్ని జిల్లాల్లో ర్యాలీలు, నిరసన ప్రదర్శనలతో కార్మిక వర్గం తమ నిరసనను బలంగా ప్రకటించింది. విశాఖపట్టణం, నక్కపల్లి, ఎచ్చెర్ల, విజయవాడ ఆటోనగర్, కొండపల్లి వంటి పారిశ్రామిక ప్రాంతాల్లో ఉత్పత్తి నిలిచింది. కాకినాడ పోర్ట్ మూతపడి పనిచేయలేదు. విశాఖలో బిహెచ్ఇఎల్, హెచ్ఎస్ఎల్, పోర్టులో సమ్మె ప్రభావం కనిపించింది. బ్యాంకులు, బీఎస్ఎన్ఎల్, ఎల్ఐసీ వంటి సేవా రంగాల్లో భారీగా ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. బ్యాంకింగ్ కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం, బీఎస్ఎన్ఎల్‌లో 50 శాతం సమ్మె జరిగింది. విశాఖ హెచ్ఎస్ఎల్‌లో పర్మినెంట్ ఉద్యోగుల్లో 20 శాతం, కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో 50 శాతం, పోర్టు కాంట్రాక్టుల్లో 100 శాతం, పర్మినెంట్లలో 10 శాతం సమ్మె చేశారు. జర్నలిస్టు సంఘాలు, రైల్వే కార్మికులు, పెన్షనర్లు పలుచోట్ల నిరసనల్లో పాల్గొన్నారు. విద్యుత్ రంగంలో 8 సర్కిళ్లలో, 12 జిల్లాల్లో పెద్ద ఎత్తున ధర్నాలు జరిగాయి. నాలుగు జనరేటింగ్ స్టేషన్ల వద్ద నిరసనలు నిర్వహించారు. అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, శానిటేషన్, సమగ్ర శిక్ష, ఎన్హెచ్ఎం, టూరిజం, గిరిజన కార్పొరేషన్ తదితర పథకాలలో పనిచేస్తున్న కార్మికులు, విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు, గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. ఆటో, లారీ, భవన నిర్మాణ కార్మికులు, షాప్ ఎంప్లాయిస్, తోపుడు బండ్ల కార్మికులు, కాఫీ కార్మికులు వంటి అసంఘటిత రంగాల కార్మికులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, కాఫీ రైతులు, ప్రజా సంఘాలు గ్రామీణ హర్తాళ్ నిర్వహించి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏ.వి. నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సి. హెచ్. నరసింగరావు మాట్లాడుతూ "కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను వెంటనే వెనక్కి తీసుకోవాలి. లేకపోతే కార్మికులు మరింత బలమైన పోరాటాలకు సిద్ధమవుతారు" అని హెచ్చరించారు. రాష్ట్రంలో పని గంటల పెంపు, స్మార్ట్ మీటర్ల బలవంతపు అమలు వంటి నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వెంటనే కనీస వేతనాల బోర్డు ఏర్పాటు చేసి వేతనాలను పెంచాలని, కార్మిక సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467